
విజయ మంగళమ్

(మధురభక్తి గీతములు)



కూర్పు :

పి. దుర్గారావు, ఎం. ఏ. ఎల్.

విజయ మంగళమ్

(మధుర భక్తి గీతములు)



భువిని దివిగ చేసి మమ్ము
పూర్ణ మానవులుగ దిద్దు।
విజయ మంగళమును గూర్చు
విశ్వజనులు మోదమంద।



కూర్పు :
పి. దుర్గారావు, యం. ఓ. యల్.

సమర్పణ:

అహర్నిశలూ

నా మదిలో మెదిలే

నీకే!



వినయ వాక్యము

పదునెనిమిది వర్షముల క్రిందటి విషయము. కీ. శే. పగిడిమర్తి రామకృష్ణయ్యపంతులుగారు తెలంగాణమునందలి నల్లగొండజిల్లా నక్రేకల్ సమీపమునగల చెరుకుపల్లి నివాసులు, ఆ గ్రామ పురోహితులు, కారణాంతరములచే వారు విజయవాడయందుగల బ్రాహ్మణవీధిలో నివసించుచు, పౌరోహిత్యవృత్తిచే జీవించిరి,

శ్రీ రామకృష్ణయ్యపంతులుగారు పండితులుగాని, కవులుగానికారు కాని భారత భాగవత రామాయణాది మహా గ్రంథములందలి పద్యములు కీర్తనలు వారికి కంఠస్థములు, రామదాసు, కబీరుదాసు మున్నగు భక్తవరుల గీతములను వారు శ్రావ్యముగా పాడుకొనుచుండెడివారు. స్త్రీల పాటలు, కూచిపూడివారి యక్షగాన కీర్తనలు వారికి నిత్యపారాయణములు, పరమేశ్వరుని మనసార నమ్మిన భక్తులు.

అనాథుడనైన నన్ను పుత్ర ప్రేమతో వారు పెంచి పెద్దచేసిరి. వృద్ధాప్యపు చివరిదశలో వారు వ్యాధిగ్రస్తులైరి. వారి స్వగ్రామమైన చెరుకుపల్లికి వారిని తీసికొనిపోయి నేను సేవ చేయవలసివచ్చినది. ఆ సమయమందు వారు భగవంతుని గూర్చి అనేకములైన కలవరింతలు పలవరింతలు గావించెడివారు. వారి స్వగతములనుండి వెలువడినవే యీ భక్తి గేయములు. స్మృతిహీనమైన యాదశలో వారు గావించిన మధుర ప్రలాపములను, సుగంధవచనములను, పూవులుగా నేరి మాలగా గ్రుచ్చితిని వారి స్మృతి చిహ్నముగా నేటికి పుస్తకరూపమున ప్రకటించితిని,

ఇందలి గేయములు మధుర భక్తితోగూడి రాగయుక్తములై పాడుకొనుటకు వీలుగా నున్నవని భావింతును. ఈ విధమైన నా యత్నము రసజ్ఞులకు యేమాత్రము భక్తిభావము రసానందము గలిగించినను నా కృషి ధన్యమైనదిగా భావించుకొందును,

విధేయుడు,

ప్రచురణ కర్త.

ఎన్నాళ్ళ నుండియో

ఎన్నాళ్ళనుండియో నిన్నుఁ జూడాలనుచు
కనులు కాయలుకాచెఁ గనిపించవేమయ్యా!
నా హృదయ కుసుమమును నమ్మి యర్పించితిని
నా మీద దయలేదా? నన్నుఁ గావ రావా?

చుక్కలెన్నున్నవో సూటిగా నేనన్ని
పూలు తెచ్చి నీకుఁ బూజ జేసితిని
నా భక్తి నచ్చదో! నన్నుఁ మెచ్చవెందుకో?
నా మీద రావేల? నవరాగ సుధలు?

కోటిరేకలు విరియు కొలని నెత్తమ్మివలె
నీ సన్నిధిని మదిని నిలిపియుంచితిని!
శ్రీచరణములు మోపి చిలికించి నీకరుణ
నన్నుఁ నీలా జేస్కొని నావ దరిజేర్చు!

ఏనాటి విరహమో! ఈ ప్రేమ యావంతు!
జన్మ జన్మలనుండి జాలువారినది!
కోటి జన్మల గీతి! కోటి జన్మల వీణ
పాడుచూ మీటుచూ పయనించుచుంటి!

నీవనంతుడవయ్యా నిఖిల లోకములకు
చపల చంచలబుద్ధి నే జడుడ మాధవుడ
ఎన్ని జన్మలుగాని యెన్ని యుగములుగాని
నీ ధ్యానమును సలిపి నీపూజ సేతు!

నే విసువు చెందను! నే కలతఁ బొందను!
ప్రియ దర్శనముకొఱకుఁ బ్రీతి వీక్షింతు!

మధురమైన నీదు రూపు

మధురమైన నీదురూపు మఱపురాదు ఎందుచేత,
నిలయమైన నాదు హృదిని నిలచునేల నీదుమూర్తి।

లోకరీతి మఱచిపోతి లోకులనిల మఱచిపోతి
కానిపించు జగతిలీల కలగ నాకు గానిపించు,
నేనెవరినో తెలుపలేను నిజము నాకు స్మృతులులేవు
నీదు రూపు నాదుకనుల నిజమయిన సజీవమూర్తి।

చిత్రమందు నీదురూపు చిత్రమువలె నే గాంచను
ఆత్మజనుని వలెనుదలచి యాత్మహీన వినతిసేతు।
నిత్య జగతిపోకడలను నీరసముగ దలచుచుందు
నిన్నగలించి దలచుటూహ నిజమయిన సువాస్తవంబు।

మూర్తియెదుట నిలిచి నీదు మోహనమ్మగు గానముంతో
విమలమైన గీతాలి పాడుచుంటి నటనసేతు,
మూర్తికదిలి నాట్యమాడు ముగ్ధలలిత యభినయమున
నా కదలిక లాగిపోవు నన్ను మార్పు ముంచి దేవ్వ।

కొలకులందు తొంగిచూచ కోటి దివ్యప్రభలతోడ
నిర్మలమగు నీటియందు నీదుమూర్తి గానిపించు,
నీదురూపు నిజమదేమొ। నేను నిజము కానదేమొ।
జలము అలలు కల్పితమగు ఛాయ నీదు వాస్తవంబు।

నాదురూపు నీదనీడ నడచికదులు ప్రతిబింబము
నిన్ను జూచి పులకరింతు, నిన్ను దలచి మురిసిపోదు
నీవు నిజము నీడ నిజము నిజము నాకు శాంతిలేదు,
నీడయందు నీడకలిసి నిలిచినపుడె నాకుశాంతి।

ఆలించి యాలించి పలుకవేమి !

ఆలించి యాలించి పలుకవేమి, పిలిచి పిలిచి నోరు నొచ్చె,
మనసులోని మాట నీకు మర్మముగను తెలిపెదనిక,

ఆటుపోటు అలలవోలె ఆర్తవిధుర, యని పిలిచితి
నా మాటలు వినగరావా, వినియుగూడ మరచెదవా,
అందులకిటు మౌనముగను సుందరముగ తెలియజేతు
జలజపత్ర హిమబిందువు జారి కొలను కలసినట్లు,

పెనుతుఫాను గాలివలెను ఫెళఫెళమని పిలిచితిగద,
దరికిరావా నా యత్నములు దయగలుగదు వినియుగూడ
మూగవోలె పలుకులేక మూగసైగ జేసెదనిక
ఉదయపవన వీచికలో ఊగి సుమము విరియునట్లు,

భూమికంప మొందినట్లు భూమి బ్రద్దలైనయట్లు
పిడుగులుపడ గుండెలవియ పెద్దకేక వేసితిగద,
మాటమంతిలేని, నీకు మధురముగను తెలియజేతు
మధువసంత వాటియందు మధుకరములు పాడినట్లు,

అగ్నిపర్వతములు పగిలి యాకసమును దాకినట్లు
వేదనతో నీకై అరయు రోదనము తెలిపితిగద,
నీదు మనసు కరుగదాయె నిర్మలముగ తెలిపెదనిక
మౌని లోకరీతి నాదిలి మౌనముద్ర దాల్చినట్లు,

నరసరత్న భావకుడను వినవదేమి స్వామి, నాకై
ఎదయె నాకు సుదినమందు నేకమగుదు విన్నుపొంది
నీ సువర్ణ జ్యోతియందు నేను లీనమగుట నిజము
అదియె మన వేమనియెదు, అలుకమాని పలుకుమనా,

యుగయుగముల నుండి

యుగయుగములనుండి నీదు పాట పాడుచుంటినిగద
యుగయుగములనుండి నీదు బాట వెదకుచుంటినిగద

వీణమీటి పాటపాడి వీధులన్ని తిరుగుచుంటి
మనిషిమనిషి ముఖముజూచి మఱల మఱల యడుగుచుంటి
నీదుజాడ గనినవారు నిఖిలమందు గానరారు,
వీణతీగె తెగె విఱుగను। స్వనములందు లయదప్పెను।

సాగరమున కలిసియున్న సరిత యెటుల వేఱుపడును
కలిసియున్న మనకు నాడు గలిగెనెటుల వేఱుబాటు?
ప్రకృతియందు లేనివిధుల ప్రమత్తత మెటులంటె మనకు?
అంతులేని యీ పయనపు టంతమెప్పుడు జరుగునోకద।

ఒక్కటియయి యున్న మనకు ముక్కలైన నేటిమనకు
ఎంతకాల మెన్నినాళ్ళు ఈ వియోగ విరహయాత్ర?
చీకటైన అద్దమిదియె చిత్తములియు కోలుపోతి
మనము మఱల కలువమేమొ? మన మనసుల అలుకవేమొ।

నిన్నుఁజేర నిన్నుఁబొంద నిర్మలమగు శక్తినిలిపి
పగలు రాత్రి క్షణము క్షణము పరవశమున నిలుచుచుంటి
విరహ నీరమనుభవించి నీరసించి పోతినయ్య
అభిరక్షణ మిడియె నన్ను నాదరించి దీవెనిమ్ము।

పర్వతముల పారు ఝరులు ధరణిఁజేర కెటులనుండు?
భువిని మొలచు పూలమొక్క పూవుపూయ కెటులనుండు?
కఱుమేఘపటలి - వర్షధార కురియునటుల నీవు
కరుణగలిగి దీనుని నను కనికరింతు వొక్కనాడు।

వినయ వాక్యము

పదునెనిమిది వర్షముల క్రిందటి విషయము. కీ. శే. పగిడిమర్తి రామకృష్ణయ్యపంతులుగారు తెలంగాణమునందలి నల్లగొండజిల్లా నక్రేకల్ సమీపమునగల చెరుకుపల్లి నివాసులు, ఆగ్రామ పురోహితులు, కారణాంతరములచే వారు విజయవాడయందుగల బ్రాహ్మణవీధిలో నివసించుచు, పౌరోహిత్యవృత్తిచే జీవించిరి,

శ్రీ రామకృష్ణయ్యపంతులుగారు పండితులుగాని, కవులుగానికారు. కాని భారత భాగవత రామాయణాది విహా గ్రంథములందలి పద్యములు, కీర్తనలు వారికి కంఠస్థములు, రామదాసు, కబీరుదాసు మున్నగు భక్తవరుల గీతములను వారు శ్రావ్యముగా పాడుకొనుచుండెడివారు. స్త్రీల పాటలు, కూచిపూడివారి యక్షగాన కీర్తనలు వారికి నిత్యపారాయణములు, పరమేశ్వరుని మనసార నమ్మిన భక్తులు.

అనాధుడనైన నన్ను పుత్ర ప్రేమతో వారు పెంచి పెద్దచేసిరి. వృద్ధాప్యపు చివరిదశలో వారువ్యాధిగ్రస్తులైరి. వారిస్వగ్రామమైన చెఱుకుపల్లికి వారిని తీసికొనిపోయి నేను సేవ చేయవలసివచ్చినది. ఆసమయమందు వారు భగవంతుని గూర్చి అనేకములైన కలవరింతలు పలవరింతలు గానించెడివారు. వారి స్వగతములనుండి వెలువడినవే యీ భక్తిగేయములు. స్మృతిహీనమైన యాదశలో వారు గానించిన మధురప్రలాపములను, సుగంధవచనములను, పూవులుగా యేరి మాలగా గ్రుచ్చితిని వారి స్మృతి చిహ్నముగా నేటికి పుస్తకరూపమున ప్రకటించితిని,

ఇందలి గేయములు మధురభక్తితోగూడి రాగయుక్తములై పాడుకొనుటకు వీలుగా నున్నవని భావింతును. ఈవిధమైన నాయత్నము రసజ్ఞులకు యేమాత్రము భక్తిభావము రసానందము గలిగించినను నాకృషి ధన్యమైనదిగా భావించుకొందును,

విధేయుడు,

ప్రచురణ కర్త.

నాదు హృదిని భ్రమణమాయె

నాదుహృదిని భ్రమణమాయె, నామనమున భ్రాంతిగలిగె,
ఏదిజరిగెనో నాదుమదిని ఇదియిదియని తెలుపలేను.

నిన్నుతేర కాంతచేసి నిర్మలముగ మనమునిలువ
ఎట్టివింత నామనమున నిండెబడగ వలనుపడదు
చిత్రముగను లోకమంత శిల్పమువలె గానిపించు
కానబడదు ఉన్నదంత కానిపించు లేనిదేదొ,

నింగినీలి యాకసమున నిలుపదృష్టి నిన్నుఁజూడ
నీలిమేఘ పటలియందు నీదురూపు జూపుచుందు
నేను కనులుకలిపి నిలిచి సకలమంత మఱచిపోదు
లోకమంత నన్నుఁజూచి లోలుడనుచు పరిహసించు,

మావికొమ్మనుండి వచ్చు మధురగీతికలను వినుచు
నీదు మురళిస్వనములనుచు నిలిచి వేచికలర విందు
అటులనేను పరవశించి యాస్వనముల వినుచునుండ
పిచ్చిపట్టె ననుచు జనులు వచ్చి చుట్టు మూగుచుండ్రు,

స్థావరములు జంగమములు జగతినుండు సర్వములును
నీదు రూపములకువోలె నిలుచునేల నాదుకనుల?
ఎట్టిశబ్ద మేస్వనములు ఎచటవినిన నాదుచెవుల
మధురమురళి స్వనములవలె మదికిదోచు టెందుచేత?

నిజము నాదు మతి భ్రమించె నీకొఱకయి యీ చపలము
నామనమున నిజము నీవు నవజ్యోతిగ వెలసితివిటు
చిత్రమువలె నటించితివు శిలవలె మరి నిలిచితివు
నీలా నేను గలియువఱకు నీరసింతు చపలుడనయి,

నా తెనుగున వ్రాయుచుంటి!

నా తెనుగున వ్రాయుచుంటి। నా మనసును దెలుపుచుంటి।
నేను బొందు ననుభవముల నీకు లేఖ వ్రాయుచుంటి।

కోటికోటి లోకములిల కోర్కెలెన్నొ సంబరములు
జగమునందు జీవులెన్నొ జడములెన్నొ లోకమందు
ఎన్నొపనులు నీకు నేను సున్నితముగ నొప్పుకుందు
ఎన్ని లేఖలని గలియెదవు, ఎన్ని వినతులను చదివియెదు,

కోటికోటి ప్రజలు నిన్ను గోరి పూజ చేయుచుంద్రు
వేనవేల వినతుల నిను వేదనలను జుట్టుముట్టి
బంధనముల ప్రేమముడులఁ బరగ నిన్నుఁ గదలనీరు
ఇటుల నెంతమందిచేతఁ చిడుముల బడుచుంటివో గద।

అరనిముసము శాంతిలేదు ఔను నాకు నిది తెలియును
మౌనమూనవెపుడు నీదు మది యెపుడును బరువులెత్తు।
ఎచటనేది తీర్పవలెనొ, ఎచట నేది గూర్పవలెనొ,
నటనసూత్రధారి నీవు। నడిపెదవిటు లోకములను।

కల్పనలను నేర్పుకూర్చి కథలనెన్నొ యల్లితిగద
మర్మమంత కథల నాదు మనసులోని మర్మముగద
అసలుకథను జూపవెపుడు ఆశయేమొ బడుచెకాని
తెరను మూసియుంతు వెపుడు। తీయవుగద యొన్నటికిని।

మాధవుడవు, మనిషి నేను మరులుకొనుచు దిరుగుచుంటి
మందొ మాకొ బెట్టితివు మరపుకొంటి నీవు స్వామి
నీ ప్రేమలు నన్ను దలచె। నీ దలపులు నన్నుఁ గలచె
నా తలపులు నంతమవగ నన్ను నీలొ గలుపుకొనుము।

ఈ విషాద గీతికలిక

ఈ విషాద గీతికలిక నెన్నిమార్లు పాడను ప్రభూ!
పాడిపాడి విసువుబుట్టె పాటవినగ విసువులేర!

జగతియంత నవనవమున జరుగుమార్పు లెల్లపుడును
ప్రాతక్రొత్త మార్పులంది పరువులెత్తు ప్రతిక్షణమున
నాసలిపిన పాపమేమొ! నాలో మార్పు దేవెపుడును
ఎంతకాల మిట్లు లొగుటచు చింతతేసి రుదనతేరు!

కొమ్మలన్ని చిగురుదొడుగు గుబురుగ పూలెన్నోపూయు
విరులు మధువు లొలుకుచుండు విరివిగ పుష్పపొదుల రాల్పు
నా మనసున విరులులేవు నవ్యకాంతి ప్రభలులేవు
నేలగూలు ప్రూనివలెను నేనుగలను జడునివోలె

నల్లరాళ్ళ గిరులదొరలు నలిగి పలిగి ప్రక్కలగును
ముద్దులొలుక సునుపుదారి మునులవోలె మార్పుచెందు
నల్లరాళ్ళ మార్పుచెందు నాలోనింత మార్పురాదు
భూమిలోని లోహమువలె పుడమిపైని నేనుగలను

మార్పునొందు నదులు గిరులు మారు సకల కాననములు
లంకలెన్నొ నీటబుట్టు లంకలెన్నొ నీటమునుగు
సాగరమున దరులుమారు నరిగ క్రొత్త ద్వీపములతొ
అటుల మార్పుచెందనేమొ! యిటుల గడిచిపోదునేమొ!

చేతనములు జడములు విల ప్రాతక్రొత్త మార్పులేల!
జగతిగౌరవభేలనాకు! జడుడనైతి నిసువరించి
ఈ విషాద విరహాగీతి వింకఁ బాడలేను స్వామి!
నన్ను లీల గలుపుకొనుము నన్నుఁ గ్రొత్తవానిఁజేయి

ఇంతియేన నా వినతులు ?

ఇంతియేన నా వినతులు? ఇంతియేన నీ మౌనము?
ఇదియు నింతె, అదియు నంతె, యెన్నటికిని యంతమగునా?

చింతలన్ని యొదిలి నీదు చింతలందు మునిగిపోతి.
పగలువెనుక రాత్రి జరుగు వరగ రాత్రివెనుక పగలు.
ఇటుల గడచిపోవుచుండె నెన్నొ వర్షములు గడచెను
చింతమాన నెందుచేత? వంతమాన్ప వెందుచేత?

పగలు రాత్రి యొక్కరీతిఁ జరగ దలతునేల యిటుల?
రాత్రి పగలు నీదు చింత రతిమనుగుట వలననేమొ?
పగలురాత్రి యిటులగడువ వరగమిగుల సమయమెపుడు?
నీదుకీర్తిఁ బ్రొద్దుగ్రుంకు నీదుకీర్తిఁ దెల్లవారు

నాన్కుడెపు దరయమొందు? పద్మమెపుడు వికసమొందు?
చందమామ నిండుకెరలు జగతినిండు టెసమగునొ?
అన్ని మఱచిపోతి స్వామి అంత చిత్రభ్రమదమాయె
నన్ను నేనె మఱచిపోతి నిన్ను గోరి యాతురయితిని

మ్రొక్కిపోయె దేహమంత చూర్ణమాయె నాదుమనసు
నిన్నుగొందు వేదనలతొ నిన్ని వెతల నెప్పుకొంటి
ఏలనింక నాసరావు? ఇంకనేల ముందువెనుక?
నాకునమున నీకనేమి వలపుగలదొ తెలుపరాద?

మనకు మాకువాకనంచు మదిని భ్రమలు గలవాయేమొ
జాలిమూర్తి నటకునంచు భ్రాంతినీకు గలిగెనేమొ
భజనలు చేయుదాను నీవిటు మది దలపదగున?
ఇంక దూర మొచ్చితగద యింక నిన్ను జేరెదనుమ.

చిన్నతనము నుండి నేను

చిన్నతనమునుండి నేను చెలగి దాస్యవృత్తినుంటి
దాసుగ నను నంపవయ్య దయదలచకు నుంతయైన

మందిరమును నూడ్చుమన్న మనసులొంగ శుద్ధిజేతు
కంచపాత్ర యుద్ధరిణుల పంకిలమును దొలగజేతు
కరగి కోటిసూర్యప్రభల కౌస్తుభమును దుడువజాల
పాదుకలను దుడుపుమన్న భక్తిమీర దుడుతునెపుడు।

ఆలయమును దుడుపుమన్న యరనిమిషములోన దుడుతు
తిరుమణి తిరుచూర్ణములతో సుందరముగ నలరజేతు
మణులతాపు స్వర్ణరత్న మణికిరీటమును స్పృశించ
చిరుచెమటలు వారునటుల విరుల చామరము విసరెద।

భోగపాత్రలన్ని ద్రోమి పూర్ణకుంభముల నమర్చి
అర్చకులకు వినయుడనయి యన్నిపనులు జేయువాడ
మధురస ఘృత మిశ్రభక్ష్య మహితస్థాలి తారజాల
పాదపాద్య సలిలములను పరుగులెత్తి యందజేతు।

మల్లె జాజి చంపకముల మాలగుచ్చి దెచ్చివేతు
దేవతులసి బిల్వదళము దెచ్చిభక్తి మ్రొక్కులిడుదు
మహిమచిందు వైజయంతి మాలమెడను వేయజాల
విరిపువ్వులను విసరి భక్తి విహ్వలుడనయి యుండగలను

దాస్యభక్తు రగుదుస్వామి దాస్యవృత్తి దెలియు నాకు
దాసుడనయి సేవజేతు దయదలపకు నాజ్ఞలిమ్ము
నాదు మనసు తెల్లదనము సవనవలపి దెలియునీకు
తయనుదలచి కరుణతోడ దాసులందు దాసుగ నను

అటవి యటవి పలుకలేను !

అటవి యటవి పలుకలేను, పిలిచి పిలిచి నోరు నొచ్చె,
మనసులోని మాట నీకు మర్మముగను తెలిపెదనిక,

అటుపోటు అలలవోలె ఆత్మవిభుడ, యని పిలిచితి
నా మాటలు వినగరావా, విరియుగూడ మరిదగులవా,
అందులకే మౌనముగను సుందరముగ తెలియచేతు
అరుణపత్ర హిమబిందువు జారి కాలను కదలునటుల,

వినుతఫాను గాలివలెను ఫెళఫెళమని పిలిచితిగద,
దరికిరావా నాయలవుల దయగలుగదు విరియుగూడ
మూగివోలె పలుకులేక మూగసైగ జేసెదనిక
ఉదయపవన వీచికలో ఊగి సుమము విరియునటుల,

భూమికంప మొందినటుల భూమి బ్రద్దలైనయటుల
పెదవులదర గుండెలవియ పెద్దకేక లేసితిగద,
మాటమంతిలేని నీకు మధురముగను తెలియచేతు
మధువసంత వాటియందు మధుకరములు పాడినటుల,

అగ్నివర్షకములు పగిలి యాకసమును దాకినటుల
వేదనతో నీకై ఆరయ రోదనముల తెలిపితిగద,
నీదు మనసు కరుగదాయె నిర్మలముగ పిలిచెదనిక
మౌని లోకరీతి నొదలి మౌనముద్ర దాల్చినటుల,

నరసభక్తి భావకుడను విరసమేల స్వామి, నాతొ
ఎడయొ నొక్క సుదినమందు నేకమగుదు విశ్వమొంది
నీ సువర్ణ జ్యోతియందు నేను లీనమగుట నిజము
అదిసమున నేమదియెను, అలుకమాన మేటుకటగునా,

- కొంగర జగ్గ

ఓరిమి బహు దూరమేగె

ఓరిమి బహుదూరమేగె ఓపిక యికలేదు నాకు
చంచలమయిపోయె మనసు చలిత కదలి తరగలవలె

గిరిశిఖరమునుండి దూకు ఝరణివలెను దూకుచుంటి
చెదిరిపోదు శిలనుదాకి చెలగి వేయిధారలవగ
నిలునిలుమని నను పిలువకు నిలువనుయిక తిరిగిచూచి
విభునికొఱకు నేగుచుంటి వేయివేయి కణములవగ

ఆకసమున మేఘమువలె నడుగుచుంటి పరువులెత్తి
స్థిరములేక నేగుచుంటి చివరకు నిక నేమగుదునొ,
ఆగుమనుచు నాపకు నను ఆగనింక క్షణమునిలిచి
తిరిగితిరిగి నేలవ్రాలి యింకిపోదు కరిగిపోదు

ఉల్కవలెను రాలుచుంటి నుర్విపైని నింగినుండి
అస్థిరతను కోలుపోయి యసలు మాయమైన యటుల
పతనమగుదునని యిక నను భయముపెట్టి పలుకబోకు
పతనమగుటె నాగమనము పనులులేవు లోకమందు

నాదుదారి నేనరచెద నను నిలపకు నడ్డునిలిచి
సందియముల వలననాదు కందినదిటు నాదుగీత
నావిరహము, నాతలపులు నాదుబాధ యెటుల దెలియు?
మౌనివాయె నీవుగుహల మాటలేని మూగివాయె

అక్కసనుచు హితవుచెప్ప యరసిబాధ సేయబోకు
కరుణగాధ ఆదినాదు కరుగవేమి సుంతయైన
చంచలమయి సుడులు తిరిగి చలితకదలి తరగలవలె
మనసయినది వేదనలతొ మతి నీవిక లొమ్మవాయె

భవసముద్ర మీదలేను!

భవసముద్ర మీదలేను భువనబంధ మొదలలేను
భవములోని పాశము నను బట్టియిటుల బందిచేసె

మలిపి నడచు బాటయందు మర్మముగను బయనమైతి
అడుగడుగున దుఃఖమీయ అరుగుదెంచి మెట్టువేయు
సుఖము దూరముగను నిల్చి సున్నితముగ సైగచేయు
దరికిచేర దూరమేగి జరిగి నన్ను చింతబెట్టు

నడుచువేళ యాత్రయందు నడిచినడిచి వెనుకబడితి
అలసిగాని యాతనలతో యాత్ర ముగియదెందుచేత?
గుడులు గోపురములు అవిగో గోచరించి మురియజేయు
అంతలోనె చిత్రరీతి నగుపడకెటో మాయమగును

జీవి నడచు మార్గమందు చీకటిపడువేళకు జ్యోతి
వెలుగుకిరణ మందుకొనగ విసుగులేక పయనమైతి
కాంత పర్ణ కుటి యది యదె చల్లగ మదిగోచరించు
నడచుచున్న కొలది జరిగి నను దూరము చేయుచుండు!

నీటిలోని చేపవలెను నిలువక నెట యీదులాడి
చేతులవిసెగాని దరికి చేరలేక విఫలునైతి
ఆవలిదరి యగపడునదె ఆత్మవిభుడు గనపడునదె
దరికి చేయుచున్న కొలది దరులు జరిగి దూరమగును

ఇటుల యాత్ర లెందుకింక? యీ ప్రయాణ లెందుకిటుల?
నరుడు బొందు బాధలవిల నరుడు భ్రమయు టెందుకిటుల?
నరుని విచ్చవారిజేసి నటుడు నలుపులీల యేమొ?
ఈ లీలల యంతుమాపి విలయమొసగి కరుణగావు!

ఒకటి మనసు నూహజేసి

ఒకటి మనసు నూహజేసి ఒకటిచేతు నెందుకిటుల?
దారినొకటి నడువదలచి దారి వేఱు నడతునేల?

రాత్రి నిదురబోవువేళ రహిమీర నిటుల దలతు
చీకటుండ నిదురలేచి క్రమముగను విధులదీర్చి
సంధ్యలోనె నరమలమతి జపముసేయ మదిదలంతు
నిశ్చయమది యెటులబోయె నిర్ణయమది జరుగదాయె?

స్నానమాచరించి వేగ జపముసేయ గూర్చుచుందు
మాల నేను త్రిప్పుచుండ మనసుయేవో కలలుగనును
మాల చేత దిరుగుచుండు మంత్రమేదొ చదువుచుందు
మనసుమాత్ర మెటకొనేగి మలుపులందు దిరుగుచుండు।

పూలుదెచ్చి మాలగ్రుచ్చి పూజసేయ మదినిదలతు
పూలమాల గ్రుచ్చ నాకు పూనికేది తీరికేది?
మనసు తలపు నిజముకాదు, మాల గ్రుచ్చుటలు జరుగదు
మాల లేపు గ్రుత్తునంచు మదిని దృష్టి తెందుచుందు।

సంధ్యవేళ గుడికి వెడలి స్వామిదర్శనమును జేయ
బోవలెందు భక్తజనుల గూడియుండగను దలంతు
దేవళమున కేగనైతి, దేవునిగని గొలువనైతి
ఎటులమారె పగటితలపు? ఇంతలోనె యెంతమార్పు?

అదితప్పువాడ నేను అందువలన యిటుల నీవు
యాతనలను కలిచి నన్ను నావదలను ముంచితివు
నీవు నన్ను త్రోవకునికి నిజమదేమొ దెలిసికొంటి
మానవుడను స్వామి। నన్ను మన్ననలను దయదలపుము।

వినయ వాక్యము

పదునెనిమిది వర్షముల క్రిందటి విషయము. శ్రీ. శే. పగిడిమర్తి రామకృష్ణయ్యపంతులుగారు తెలంగాణమునందలి నల్లగొండజిల్లా నక్రేకల్ సమీపమునగల చెరుకుపల్లి నివాసులు, ఆగ్రామ పురోహితులు, కారణాంతరములచే వారు విజయవాడయందుగల బ్రాహ్మణవీధిలో నివసించుచు, పౌరోహితవృత్తిచే జీవించిరి,

శ్రీ రామకృష్ణయ్యపంతులుగారు పండితులుగాని, కవులుగానికారు కాని భారత భాగవత రామాయణాది విహా గ్రంథములందలి పద్యములు కీర్తనలు వారికి కంఠస్థములు, రామదాసు, కబీరుదాసు మున్నగుభక్తవరుల గీతములను వారు శ్రావ్యముగా పాడుకొనుచుండెడివారు. స్త్రీల పాటలు, కూచిపూడివారి యక్షగాన కీర్తనలు వారికి నిత్యపారాయణములు, పరమేశ్వరుని మనసార నమ్మిన భక్తులు.

అనాథుడనైన నన్ను పుత్ర ప్రేమతో వారు పెంచి పెద్దచేసిరి. వృద్ధాప్యపు చివరిదశలో వారువ్యాధిగ్రస్తులైరి. వారిస్వగ్రామమైన చెరుకుపల్లికి వారిని తీసికొనివెళ్ళి నేను సేవ చేయవలసివచ్చినది. ఆసమయమందు వారు భగవంతుని గూర్చి అనేకములైన కలవరింతలు పలవరింతలు గావించెడివారు. వారి స్వగతములనుండి వెలువడినవే యీ భక్తిగేయములు. స్మృతిహీనమైన యాదశలో వారు గావించిన మధురప్రలాపములను, సుగంధవచనములను, పూవులుగా యేరి మాలగా గ్రుచ్చితిని వారి స్మృతి చిహ్నముగా నేటికి పుస్తకరూపమున ప్రకటించితిని,

ఇందలి గేయముల మధురభక్తితోగూడి రాగయుక్తములై పాడుకొనుటకు వీలుగా నున్నవని భావింతును. ఈవిధమైన నాయత్నము రసజ్ఞులకు యేమాత్రము భక్తిభావము రసానందము గలిగించినను నాకృషి ధన్యమైనదిగా భావించుకొందును,

విధేయుడు,

ప్రచురణ కర్త.

ఇంక నేల నీకు నాకు?

ఇంక నేల నీకు నాకు యీ జగడము రేపు మాపు?
ఇపుడె తేల్చివేసి చెపుమ, యేదొ యొకటి నిర్ణయముగ.

నిన్నె నమ్మి నీకొఱకయి నిర్ధనముల తెగుదెంచి
బంధు మిత్ర జనులనొదిలి పరగదూర మొచ్చితినిటు
ఎవరులేరు, వనపథములు, ఇంకనైన గనపడు ప్రభు.
నమ్మువారి నొవ్వజేయ నవ్వులాటు కాద నీకు?

జగతి సర్వసుఖము లొదలి జాగృతినయి మాయ దెలిసి
సర్వబంధములను ద్రుంచి సరగున నిటు వచ్చితేను
దివినిధి, నిదురమాని నీకొఱకయి మేలుకొంటి
మౌనగింపనేల స్వామి? మొఱలు నాదు వినగరావ?

కలవటంచు లేవటంచు కలగి జనులు బలుకుచుంద్రు
కలవొ, లేవొ, నీకయి ధ్యాస కలతచెందె నా హృదయము.
కలవటంచు తలపులోనె కలిగియుంటి దీనుదనయి
ఉన్న నొక్కసారి వచ్చి సన్నగ గనబడుచుపోవ?

భక్తజనుల వెతలనంద బరగ సంతసింతువేల?
నాటమాత్ర మిది గనుగొన నవ్వులాటు గోచరించు.
నీకుమాత్ర మిద్ది తగున? నీదు మోము చిన్నబోద?
నా కొఱకయి కాదుస్వామి, నీకొఱకయి నన్ను బ్రోవు.

అంతకొల్లు యెన్నొ నీదు నాజ్ఞలందు మెలగుచుండు
జీవకోటియంత నీదు భావములను ననుసరించు
నేనుజూడ పరమఅణువును నిన్నె గోరు భక్తుడగద.
నాదుకోర్కె మతహరించి నన్ను జేప్ప సత్యమందు.

ఎంతదూర మీ పయనము ?

ఎంతదూర మీపయనము, ఎంతకాల మీ ప్రణయము,
చెంగి హర్ష శోకములతొ అలధిసేదు ఎన్నినాళ్లు,

పూవుపూచి రేకవిరిసి పులకరించు నాదుమదిని
తావిరూపు నన్నుచేరి తనువు పరిమళించు వేళ,
క్షణము నిలిచి తనువుగాలిపి కలగి వేగ జనెదవేల,
తాపమునను వాడిరాలి తనువు ధూళి గలుపుచుండు।

నింగిపీలి మేఘమువలె నిలిచి తిరుగు నాప్రియతమ
హృదయవీధి మెరుపు మెరసి సదయహృదయ దయాత్మవిభ
కనులు తెరచి జూచునరికి కనుమరుగయి దాగెదవేటొ
కంటినీటి శోకములను గరిగి భూమి తడుపుచుండు

శరదమిరూపుదాల్చి నేను పులకరించి జూచునరికి
నీలమేఘ శ్యామునవలె నింగి నాట్యమాడెదుగద
తావుచేరి సేదదీర్చి దయనుజూప వెందుకేల,
మాతృమంతి వలపుతోని మగధిప్రణయ మొందులేల,

వనముదాటి గిరులుదాటి శూన్యమునను తోవ నాదు
వీతరూపు దాల్చినన్ను వీతవెందుకేల స్వామి,
తారకాచి ఉద్దునిలిచి దయచూడని వేరులకిటు,
ఎందుకిటుల నెంతదూర మీ పయనము నేను నీవు,

తప్పు నేను తెలిసికొంటి తగవులేదు నీకు నాకు
నీవు నేను నేను నీవు అనుకొనుటయె నాదు తప్పు
అగుచుండు మనసు నిన్ను నాదనుకొని జూడదగున,
మదియందుయున్న నిన్ను కంటితోడ జూడదగున,
నేతలెత్తి మ్రొక్కుచుంటి స్వీకరింపు శతముతోడ,

సారహీనమైన జగతి !

సారహీనమైన జగతి సరసముగను బ్రదుకలేను
తగవులేని జీవిలేదు। తలచిచూడ లోకమందు

ఒకరి తోటి తగవులేక నొనరగ తృణములను మేయు
లేడిఁ జూచి వేటగాడు వాడిబాణమేసి గూల్చ
మృగము గాఢ వేదనంతో మృతినిజెందు నసువులాడితి
విషకలుషిత ఘటనలనిల విస్మయమగు నాకుఁజూడ

నరుని జోలిపోలిలేక నదుల జలల నీదులాడు
మత్స్యములను చంపజూచి మనిషి గాలమేసి బట్టు
విడిచి నీరు మీనమచలి విరహిణివలె తల్లడిల్లు
కరుణహీనమైన నరుని కార్యమేమి మెచ్చలేను।

నింగి నెగిరి తరులవ్రాలు రంగురంగు పక్షులగని
గొంచి నరుడు వలనుబన్ని సంచరింప నేలగూల్చు
పోరు పెంటి పక్షులందు బాసగ నొకటి నేలగూలు
కఠినమైన కసాయితనపు కర్మ మనిషి కల్చె నెటుల?

బుద్ధిలేని జీవరాశి వృత్తికథ లటుండనిమ్ము
నిరసిత పవజ్యోతులున్న విమలజీవు లిటుల యేల?
తినుట కాసుకాదు నొరుల తినగజేయవలయు నరుడు
తిని తిరుగుటకాదు – జ్ఞాన తీరములకు జేరవలయు।

నీతియేమొ యిలను? దైవనీతియేమొ బోధపడదు
తెలియని లిపి భాషంవలె తోటబడదు నామనసుకు?
అసలు జ్ఞాన హీనతమతి అరయలేను నిజవిషయము
చూడలేక నంటిసొమ్ము। జూడు నిజము నిజము కాదొ।

ఆటలాడుతు బొమ్మవలెను !

ఆటలాడు బొమ్మవలెను ఆడలేను స్వామి నేను
మమత నిచ్చి మనసు నిచ్చి మనిషినేల జేసితివిటు,

అఖిలమైన విశ్వమంత అందచందమంద్రు బుధులు
ఆ పలుకుల విశ్వసింప వలసెగాదు నాకుఁగాద
లోకమంత వేదనలతో వికలమయి క్రాలంపగాంచి
జగతి వేదనలను గాంచి విగత మొందె నాదు వ్యథలు,

అందమైన పృథివిరూపు సుందరమని పలుకుచుంద్రు
అట్టిమాట చెవినియొగ్గి యరసిగాద వికృతమగును
మృత్యుభయము నిత్యమిలను సత్యముగను గాంచుచుంటి
సృష్టివికృతమును గాంచి చేష్ట నాదు మఱచిపోతి

విశ్వమంత సత్యమంచు విబుధులు పలుకుచుండ వింటి
వారిపలుకు విశ్వసింప వలనుపడదు సత్యమంచు
సత్యరహిత జగతియందు సారమంత జూచుచుంటి
విలవిలమను జగతిగాంచి విలయమొందె నాదు స్వేచ్ఛ

మాటపలుకులేని తరువు మధురజన్మ నెత్తనైతి
చలనరహిత శిలవ వలెను శిలనయిపడి యుండనైతి
బుద్ధివివేకములులేని పొసగఁ బశువుగాకపోతి
నరునిజన్మ మెత్తిజగతి కరుణగనగ వలసివచ్చె

మరలజన్మ మెత్తవేసి మానవునిగ జేయకు నను
శిలను జేయి లేద నన్ను జెట్టుగాను పశువుగమ్ము
అరయ సుఖములిమ్మనుచును అభ్యర్థింపలేను స్వామి
శోకదృశ్యములమజగతి జూడజాల పరమపురుష

[illegible]

వరము లడిగి వ్యధనుజేయం

వరములడిగి వ్యధనుజేయ, వాంఛలడిగి భ్రమంగదీయ,
విలాపకుండ నన్ను ధరను నీలయాదిచేసి గలుపు.

అంబరమున తారవోలె నలరుకోర్కె లేదు స్వామి,
చుక్కలందు చంద్రునివలె తొక్క నాకు శక్తి లేదు,
దివ్యకిరణ మండలమున దీప్తినవగ శక్తి లేదు,
నన్నుధరణి జన్మనీక నాదు త్రోవ మాపివేయి.

వరము లిత్తువేమొ నీవు వరముల మతి నేమగుదును,
మత్తునగుదు మత్సరమున మదముతెంది వ్యవహరింతు.
కన్నుమిన్ను గానకుండ కఠినమనసు నయ్యెదనిక,
మొదటికొత్తు భ్రష్టుడనయి మోముప్రాల జనులునవ్వ,

లోకనాథ, తెలిసికొంటి లోకమందు భక్తజనులు
కోర్కెలంటి సుఖములంటి కూర్మిమోద మందలేదె
నేను సుఖము అందగలన? నీవరముల తీవసంధి?
వరములేల విశ్వభర్త, వచనమిమ్ము కరుణబ్రోవ

కనుట వినుట కాదు స్వామి, గలిగినమది యనుభవముల
పొందుచుంటి కావున నిటు కోరుచుంటి యెదురునిలిచి
వరములొద్దు, కోర్కెలొద్దు వరునతెన్నొ కలుపబోకు
నీవెనాకు వరసవాని నీవెనాకు దిక్కుమొక్క

వాకసుకవు నీవు నాకు వ్రాయుచుంటి నాదు వీలు
కర్మబంధనముల నీకు సర్వ మర్పణములనంట
పంచభూతములను గలుపు వరగ నాకు జన్మనీకు
నాదునాత్మ విమల సుమము నవవిధులగ స్వీకరింపు

జగతియందు నిలుపనేల?

జగతియందు నిలుపనేల? జగతి రతుని జేయనేల?
జడుడనయితి నేమని నను జాలిదలపనేల స్వామీ?

చంద్రకాంతి సుధలనుండి చిందువుగను నను సృజించి
చివురుటాకు కొనలనుండి తివిరి భూమి ద్రోతువేల?
పుడమి ధూళిలోన గలిసి ముగ్గియైన బ్రతుకు జూచి
కలుషమైతి నేమని నను కరుణలేక దూరదగునె?

నవ వసంత శోభతోడ నవ్యకాంతి నింపనేల?
చివురు లిచ్చి పూవు లిచ్చి సిరివలె నను చేయనేల?
మరుల కేలి శరము కేసి మనసునంత గాయపరచి
మోడునైతి నేమని నను మోసగింపనేల స్వామీ?

నవ వసంత మధురవేళ నవ్య శుభద స్వరము నిచ్చి
'కుహూ కుహూ' మని నీ పదముల కొంత భజియింపజేసి
మధుల గీత మపహరించి మౌన ముద్రవేసి నన్ను
మూగనైతి నేమనుచు నను మూర్ఖు జేయనేల స్వామీ?

ఉదయ సంధ్యకాంతి నిచ్చి యున్నతమగు సిరుల నిచ్చి
విశ్వమంత క్రొత్తకాంతి వెల్లివిరియ నటుల జేసి
కాంతిరేఖ నపహరించి కాటుకనలుపు రూపుజేసి
చీకటైతి నేమని యిటు చీటిపోటి మాటలేల?

నీ పదముల నాశ్రయించి నిన్ను నమ్మి భక్తుడనై
నేను బొందు పరిహసితము నీదె యనుచు నే నలిగెద।
భక్తుల కిల వెతల నిచ్చి పరిహసింతు స్వామివంచు
లోకమంత చాటి నీకు లోకనింద గలుగజేతు।

పాట పాడి దెలుపుచుంటి

పాట పాడి దెలుపుచుంటి పదము పాడి దెలుపు చుంటి
కథగ దెలుపుచుంటి నాదు కథను" తేటతెల్లముగను

'ఇదిగో నేను' 'ఇది కథయని' యింపు గూర్చ విశదముగను
పాట కూర్చి రాగములతో పదము పాడి దెలుపుచుంటి
చిత్తగింపు మనుచు నీకు వృత్తములతో దెలుపుచుంటి
ఇంక నీకు నచ్చునటుల నెటుల దెలియబరుప గలను?

ఉరుము లురుము మేఘమువలె నురిమి యురిమి బలుకుచుంటి
కోకిలవలె కొమ్మమీద కూరుచుండి పాడుచుంటి
చిలుకవలెను పలుకు పలికి చిత్రముగను జెప్పుచుంటి
భ్రమరమువలె తూలి సోలి పదమువోలె బాడుచుంటి

పూవువోలె నా హృదయము పూచినదని దెలుపుచుంటి
తావి పీల్చి చేధరింప తగినవాడ వీవనంటి
తీగవలెను నా హృదయము సాగినదని దెలుపుచుంటి
కొమ్మకువలె నిన్నుజేరి గ్రుచ్చి కౌగిలింతునంటి

నాదు చింతలేమి లేవు నాదు కోర్కెలేమి లేవు
లోకరీతి నీతులన్ని లుప్తములయె మాయమాయె
నిన్ను దలచి మాటలాడ నింగి చుక్కలన్ని దొరలు
మాటలాడ జనులతోడ మాట పెగల దెందుచేత?

కరుణజూపు ఒక్కమాట గాలి మాటలిన్ని యేల?
నీవె నాకు సర్వమిలను నిన్నుఁజేర నొకటి కోర్కె
పాటలోని మాటలోని పదములోని మర్మమిదియె
చిత్తగింపు నాదు మొరలు శీఘ్రముగను దీవెనిమ్ము

చందమామ వెన్నెలవలె!

చందమామ వెన్నెలవలె చయ్యన నను బ్రోవరాద
మినుకు మినుకు తారలవలె మిలమిల మెఱసెద వదేల,

నీదు బిందు నెమ్మొగమును నిర్మలముగ జూడదలచి
తెల్లనైన వలువదాల్చి యల్లన విట వేచియుంట
శశి విభాస పూర్ణబింబ తారజ్యోతి జూపవు గద
విరియ చంద్రు హిమకాంతి విరియు లేఖలేల స్వామి

నీదు దివ్యకాంతి జూడ నిశ్చయముగను తపనజేసి
నవ్య నృత్య వర్తి యగు ధన్యజీవి వలెను నుంటి
జల సమృద్ధ శ్వేత నీలి జలదపటలి జూపవు గద
జల విహీన ధవళ కాంతి సరళ మేఘమేల స్వామి?

నీదు చిత్త వశ్యములను నిత్యము నిల స్మరణజేసి
శ్వేతవర్ణ కాంతులీను శ్రీ పద్మమువలెను నుంటి
స్వర్ణారుణ దీప్త లాలితు సప్తరథుని జూపవు గద
శుభ్ర ధవళ చంద్రబింబ సొబగులేల స్వామి నాకు?

కోటి మదనతేజ నీదు గుణములిట్లు స్మరణజేసి
గోకులమున రాధవోలె క్రుంగి యెదురు జూచుచుంటి
మోహన మగు దివ్య మధుర మురళి పాట పాడ వేమి?
వరగ విమల సుఖము లొసగు పల్లెపాట లేల స్వామి,

ఒకటి యడుగ లోకనాథ యొకటి యిత్తువేల నాకు,
మర్త్యతలంబి గమ్యములను మాయ లెన్నొ జేతువేల?
విన్నప మిదె నీదు కరుణ నిత్య భక్తి వదలజాల
నీదు మనను కలుగు వరకు నిన్నె మదిని దలచుచుందు

క్షణమైనా జగతి నిలువదేల?

క్షణము జగతి నిలువదేల? సకలమేల భ్రమణమొందు?
రాత్రిపవలు దినములేల, రయములరుగు లోకనాథ।

విశ్వమందు నణువణువును వికృతముగ మార్పునొందు
పుట్టుచుండు నిలుచుక్షణము గిట్టు మరల బుట్టుచుండు।
కాలచక్రమేల యిటుల కీల్లమున్న గుఱ్ఱమువలె
అడుగువేసి పరుగులెత్తు అదుపునాజ్ఞ లెవరివోకద।

జగతివస్తుజాలమంత జరుగు క్షణము రంగు మార్చు
గడ్డకట్టి నిలుచుక్షణము కాలువ వలెపరుగులెత్తు।
ప్రతిమవోలె రూపుదాల్చు ప్రేతమువలె దశనుమార్చు
సృష్టియెవని చిత్రరచనొ? చిత్రమైన కల్పనగద।

నవవసంత యౌవనమిచ్చి నవమధువుల చిందులేల?
శిశిర యుష్షునిచ్చి మరల శిథిలపరచు టెందులకిటు?
క్రొత్త జేసి సృష్టినంత కులుకునెవరి చతుర కర్మ।
అతులన్ని గాలజేసి యలరునెవరి చతురవిద్య?

ప్రతినిముసము నూత్నసృష్టి। ప్రతినిముసము నూత్నకళలు
ప్రతిక్షణమును వింతయుగములు। ప్రతిక్షణమును క్షీణదశలు।
తెరలు విడును। తెరలుతొలగు। తీర్పవటుల జరిగిపోవు।
రంగమంచి విశ్వమంత। రమ్య నాట్యశాల యేమొ।

అల్పబుద్ధి నదిస్వామి। అర్థమవదు జగతిమాయ।
వెలుగులుండు చీకటుండు। వెలుగులుండు చీకటుండు।
మంచిచెడులు కలిసిమెలిసి యుచితముగ నాట్యమాడు।
శివపార్వతి నైషనటన। చిత్రమింక కథ ముగింపు।

ఇంతియేన నా వినతులు ?

ఇంతియేన నావినతులు? అంతియేన నీ మన్ననము?
ఇరియుంటింతె, అరియునంతె, యెన్నటికిని యంతమగునొ,

చింతలన్నియొదిలి నీదు చింతలందు మునిగిపోతి,
పగలు వెనుక రాత్రి జరుగు వరగ రాత్రివెనుక పగలు,
ఇటుల గడచిపోవుచుండె నెన్నొ వర్షములు గడచెను
చింతమాన నెందుచేత? పంతమాన్ప వెందుచేత?

పగలు రాత్రి యొక్కరీతిఁ జరగు చుండనేల యిటుల?
రాత్రి పగలు నీదు చింత రతిమనుగుట వలననేమొ?
పగలురాత్రి యిటులగడువ వరగమిగుల సమయమెపుడు?
నీదు భక్తిఁ బ్రొద్దుగ్రుంకు నీదు భక్తిఁ దెల్లవారు

కానరాదు నెపుడు దయయుండు? వచ్చు టెపుడు నికనుండు?
దండమాత నిండుకొరలు జగతియందు తెనవయ్యెను?
అన్ని మఱచిపోతి స్వామి అంత చిత్త భ్రమ తమాయె
నన్ను నేనె మఱచిపోతి నిన్ను గోరి నాటలయితిని

బ్రమ్మికొనెను దేహమంత శూర్త హాయె నాదు మనసు
నిన్ను కొందు వెదసలతో నిన్నివేళల దెవ్వకొంట
ఏలనింత కానరావు? ఇంకనేల ముందువెనుక?
నాతనమున నీ కనేమి తలుపుగలదొ తెలుపరాదా?

మనసు మాదు వాదనంచు మదిని భ్రమల గలవాడెనొ
తాలనూర్చి నదతనంచు భ్రాంతినీకు గలిగెనేమొ
భజనలు సేయుదాను నీవిటు మది దలపదగునా?
ఇంక దూర మెచ్చితిగద యింక నిన్ను వేడెదనుమ.

కఠిన మనసు వాడవంచు !

కఠినమనసు వాడవంచు కఠినములను బలికితినొ ।
కఠినుడవని నిందసేయ కఠినుడ నెటులైతి స్వామి ।

పూవుకన్న మెత్తనైన పూర్వ పురుష నినుదలంచి
కఠిన శిలగ నిలిపి నిన్నుఁ గరగి పూజసేయ దగున ?
ఔను। నీవరెటుల వచ్చి యరసి మదిని పులకరింతు?
స్ఫటికఁదెచ్చి పూజసేయ పాలరాతి నైతినేమొ ।

వెన్నకన్న తెల్లనైన మిన్ననైన నిన్నుఁ దలచి
నల్లమట్టి ముద్దలెత్తి నవసంగముల సేయదగున ?
ఇంత వలపుజేసిన మదిచింతలెటులఁ బాపగలవు?
నల్లమట్టి ముద్దవలెను నాదు మనసు మారెనేమొ

ఉభయసంధ్య కాంతులలరి ప్రభలుచిందు నిన్నుదలచి
పత్రముపయి నీదురూపు చిత్రముగను వ్రాయదగున?
ఎంత తప్పు। ఔను స్వామి యెటుల బరిహరించెదవిక ?
మాసిపోవు రంగులవలె మదినిరంగు మారెనేమొ

కోటి కోటి నామములతొ బులుకు నిన్ను మదిదలంచి
ఒక్క నామమును జపించి యొంటి ప్రతిమ నిలుపదగున?
ఇంతజరుగ నీవువచ్చి యెటుల వరము లొసగెదవిక ?
ఒంటి నామమును దలంప నొంటివాడనైతినేమొ

కఠిన మనసు నీవుకావు కనికరించు స్వామి నన్ను
కఠినమనసు నాదె స్వామి కావిపనులు చేసితినొ
భవబంధము లన్ని ద్రుంపి భవజలధిని దాటజేయ
వికృతమగు నా మనసులు విమలదివ్య తేజమొసగు

కాగలదెదో కాకపోదు !

కాగలదెదో కాకపోదు రాగలదెదో రాకపోదు
ఇంత వంతమేలస్వామి యిలనువేల్పు నీవెకాదా

వన్న దుఃఖమని రలయుచు బడభరతుని రూపుగాల్ప
నే గలనని యనుచు నాతో నిలిచినీర మాదెదనిక
దాష్టకొల్పి మోకరిల్లి దయను బ్రోవమని యడుగగ
చేయిత్రిప్పి మోముత్రిప్పి చరచర యెటో వెడలెదు గద

లోకకర్మ జలధియందు నికలుషనయి నే తపింప
'తరణి యిదిగో' 'దరులు యివిగో' 'దరిని జేర్తు' నని బలికెదు
విజమిదికద యనిదలంచి నీ కొలకయి కరము జాప
'ఇటు లెరమ్మ' 'రమ్మ'టంచు నిష్ఠ జారిపోయెదవెటో

'స్థిరము మాయ' యనుచునేను పూర్ణచింత నందియుంటి
'భయములేదు 'లే' దటంచు భద్రముగను బలికెదవిటు
'పరికద' యనిదలచి నీదు సారస పదముల భరింప
పాదకలితు యొందుకున్నదిని పదము లెపుడో మాయమగును

దారితప్పి బాటమరచి దైన్యమునను నే కృశింప
పథికునిగను కలిసి నన్ను 'పథముజేరు'నని బలికెదు
కొంత దూరమేచ్చి నాతో 'వంతమాను' మనుచు బలికి
వెడలిపోవ తిరిగి మరల వెనుకటి దారులకె వత్తు

మాంనిక్కిగో విచ్చుచుంటి మదిని ప్రేమ వెల్లువగ
స్వీకరింప లేదయింక చింపి తునిచి ధూళిగలుప
అంతెకాని యింతులేని యలసటలను జేయబోకు
చేతులెత్తి మ్రొక్కుచుంటి చేరదీసి దీవెనిమ్మ

ఏదో తెలియని రూపముతో!

ఏదో తెలియని రూపముతో ఈ మదిలో మెఱపెదవేలా?
ఏవో తెలియని పలుకులతో ఈ హృదిలో పలికెదవేలా?

ఒక భావమునూ హృదిలో నిలిపి - యూయలనూగెదవేలా?
క్షణమా భావము నిలువదగయె - చంచలమొందు నదేలా?
శ్రుతియొకటేదో మనసున మీటి - గీతిని పాడెదవేలా?
శ్రుతి రాగములా త్రుటిలో లయమై - శోకము నింపెదవేలా?

ఒక రూపమునూ మదిలో నిలిపి - మోహము పొందుదునేలా?
రూప మరూపమై మఱునిముసములో - రోదన వింపుదునేలా?
ఒక శబ్దములో నీవున్నావని - యొనరగ పలుకుదు నేలా?
క్షణమా శబ్దము నర్థరహితమై - సారహీనమగుటేలా?

ఒక చిత్రములో నీవున్నావని యొప్పుగ నమ్ముదునేలా?
చిత్రము మాసిన విధమున నాలో చిత్తవికల మదియేలా
ఒక మంత్రములో నీవున్నావని తూలలాడుదు నదేలా?
మఱు నిముసములో మంత్రము తంత్రమై మది రోదింతునదేలా?

ఒక శిల్పములో నీవున్నావని యోజనో యందున దేలా?
త్రుటిలో కల్పన గాలిమేడవలె కూలిపోవుటది యేలా?
ఒక నామములో నీవున్నావని యొప్పుగ బల్కుదు నేలా?
చిత్త స్థిరత్వము నస్థిరభావమై చెరిగిపోవుటది యేలా?

చంచలుడను నే నస్థిరభావుడ చపల చిత్తుడను స్వామీ
ముక్తి నిత్యమని మోక్షమువద్దని మ్రొక్కుటలేదో స్వామీ
నిర్మలమగు నీ వెలుగుల కెదురుగ నిలిచెడు భాగ్యము నిమ్మా
చంచలమౌ నా జడిమను మాన్పి యచంచల జ్ఞానము నిమ్మా

అఱచి యఱచి పలుకలేను !

అఱచి యఱచి పలుకలేను, పిలిచి పిలిచి నోరు నొచ్చె,
మనసులోని మాట నీకు మర్మముగను తెలిపెదనిక,

అటుపోటు అలలవోలె ఆత్మవిధుర, యై పిలిచితి
నా మాటలు వినగరావా, వినియుగూడ మఱచగలవా,
అందులకీలు మౌనముగను సుందరముగ తెలియజేతు
జలజపత్ర హిమబిందువు జాఱికొలను కదలునట్లు,

పెనుతుఫాను గాలివలెను ఫెళఫెళమని పిలిచితిగద,
దరికిరావా నా యఱపులు దయగలుగదు వినియుగూడ
మూగివోలె పలుకులేక మూగసైగ జేసెదనిక
ఉదయపవన వీచికలా ఊగి సుమము విరియునట్లు,

భూమికంప మొందినట్లు భూమి బ్రద్దలైనయట్లు
పెదవులదర గుండెలవియ పెద్దకేక వేసితిగద,
మాటమంతి లేని నీకు మధురముగను తెలియజేతు
మధువసంత వాటియందు మధుకరములు పాడినట్లు,

అగ్నిపర్వతములు పగిలి యాకసమును దాకినట్లు
వేదనతో నీకొఱకయి రోదనముల తెలిపితిగద,
నీదు మనసు కరుగదాయె నిర్మలముగ పలికెదనిక
మౌని లోకరీతి నాదరి మౌనముద్ర దాల్చినట్లు,

నరనరత్తి భావకలన విరసమేల స్వామి, నాకు
ఎదియొ నాకు సుదినమందు నేకమగుదు నిన్ను బొంది
నీ సువర్ణ జ్యోతియందు నేను లీనమగుట నిజము
అదియె మన వేమరియైన అలుకలేక యౌటలగునా,

నీవు నేను నొకటిగాద !

నీవు నేను నొకటిగాద నీది నాది యొకటిగాద,
ఎందు కిటుల వేఱుబాటు, ఏలయిటుల పొందుబాటు ।

కలిసిమెలిసి యుంటిమిగద కరిగిన గత దినములందు
ఎందుకిటుల వేఱుబఱచి కందునటుల జేసితివిటు,
నాదుసొత్తు నీదికాద, నీదుసొత్తు నాది కాద,
ఏదొయిచ్చి వెతల నడిపి యిటు దఱుముట నీకుదగున,

కోటి కోటి కిరణములలో గూడి యొక్కటిగను నుంటి
నీ యనంత దివ్యప్రభల నిత్యముగను నణగియుంటి
విరిచి నన్ను నొక్క-క్షణము వేఱుదారి బట్టలేదె
ఎందుకిటుల విసరివైచి యీసడింతువేల స్వామి ।

నీతో నేను కలిసియుండ నిత్యముగను కోరుచుందు
ఎదియొసంగ నది గ్రహింతు నెటనునుంప నచటయుందు
అమ్ముకొనుము నెవరికైన నచటజేతు దాస్యవృత్తి
నీదు యాజ్ఞ శిరముదాల్తు నీకయి యిదె సర్వమిత్తు

వేఱుబాటు చేసితివు విలువయేమి హెచ్చెస్వామి,
ఇంతెనీదు కర్మమనుచు బిల్లువెత , నంపితివిటు
ఇట్టి భాగమేలస్వామి, ఇట్టి స్వామ్య మేల నాకు ,
నీవ గొనుము సర్వములను నీదు పంచబడి బ్రదికెద

వేరు పరుపలేకు నన్ను వేయిపనులు జెప్పు చేతు
దరిని దాపుజేరి నీదు దాసునివలె సేవజేతు
ఇంత తప్పు దెంచపేమి, యెందుకింత కఠినశిక్ష,
తప్పునొప్పు నడుగబోక దయదలపగ వేగరమ్ము

శూన్యమైన నా హృదయమును

శూన్యమైన నా హృదయము సుడులు రేచి తిరుగునేల,
పాడుబడిన కొంపలోని యల్ల నేల కదిపెద విటు,

అక్షరాలు క్షీరమువలె నాకలవి నేర్తించి
మోడువలెను నా విరిచిన మోరతూన్య జీవితమున
మలుల చిగురుటాకు తోడ మమతల మురిపాలు చేసి
నవ వసంత రాగములను నా మది పులకింపుచేల,

చీకటివలె నా హృదయము చిమ్మ చీకటులను క్రమ్మి
చీకటందు చీకటి యయి చింతజేయు నాదు మదికి
మలుల చంద్రరేఖ జూపి మనసు తలపు మార్తువేల,
వెన్నెలలతో నా మనసును వన్నెలేల చిలికెద విటు,

స్నేహధార ఇంకిపోయి స్నిగ్ధకాంతి తగ్గిపోయి
దీప్తినుడుగు ప్రమిదలోని దీపకళిక వలెను నుంటి
స్నేహధార అందజేసి స్నిగ్ధకాంతి పులక లిచ్చి
రాగములను మోదములను రంజనముల దేల్చువేల,

అంతులేని మార్గమందు నాకలేని పథికుడనయ్యు
నీదు నామమును స్మరించి నిర్మలముగ తోవచుండ
తీరములను గతుగజేసి ద్వీపములను సృజనజేసి
తీయని సుఖమును నిచ్చి దీప్తినేల నిచ్చెదివు,

నీదు జ్యోతి గలిసిపోవ నిధులు నాకు లేవ, స్వామి
బంధనముల విడగజేయు భావ గల్గునేమొ నీకు,
పూర్ణ మోదములను చిలికి యూకలేల జూపెద విటు,
విస్మృతేర ద్వారి జూపు నీకయి క్రమతెంది తిటుల,

నాదు బాట నడువవేల ?

నాదుబాట నడువవేల? నాదు పలుకు నమ్మవేల?
నీదుబాట విడువవు గద నీదు నమ్మకములు నీవి

తావులేల? మాలలేల? పూజలేల శిలకంటిని
నాదు మాట విశ్వసించి నాదు యాజ్ఞ నడుపవుగద
చపలుడవని నన్నెంచి విడిచి చయ్యన శివుఁగొలువ బోతి
పుణ్య పురుషు జూచినావ? పురుషార్థము లెట్లు గలవు?

భజనలేల? పాటలేల? పరవశమున ధ్యానమేల?
రాగమేల? తాళమేల? తిరిగెమీటు తేలనంటి?
నన్నుదూరముంచు మమత నటన లెన్నొ సలిపితివిగ
ఫలితమేమి తేపిన పని? ఫల రసములవెటుల గలవు?

లోక విషయ వాంఛలన్ని వికటముగను ద్రోయనేల?
సుఖముగలదు జగతి దాని సరసనంటి నడుపమంటి
విషయ వాంఛ పరుడనంచు వికృతముల నాడితెన్నొ
నీదు పంతములు గెలిచెను విధుల నెన్ని ద్రొంచితివట

నీవు తిన్న జూచుకొనుము నీ శరీర మెటుల గలదో
నీదు కంటిబాష్పధార నిండెకొలతు లటు జూడు
నీదు కంటి కొలుకలతో నీలిమబ్బు లెటులనయ్యె?
నే దెలిపిన బాట నడుపు నీదు బ్రదుకు పూలబాట

"తేనెలొద్దు పూవులొద్దు తీయని విధులేవి లొద్దు
మాయలేడి వలెను నన్ను మాయ జేయబోకు—నీదు
ప్రవళ్ళ ఫలము లందుచుంటి పరమశాంతి నందుచుంటి
నాదుబాట నడచిబోదు నను పిలువకు నను పిలువకు"

భవసముద్ర మీదలేను!

భవసముద్ర మీదలేను భవబంధ మొదలలేను
భవములోని పాశము నను బట్టియిటుల బందిచేసె

మలిపి నడచు బాటయందు మర్మముగను బయసనైతి
అడుగడుగున దుఃఖపీడ లరుగుదెంచి చుట్టివేయు
సుఖము దూరముగను నిల్చి సుస్మితముగ సైగచేయు
దరికిచేర దూరమేగి జరిగి నన్ను చింతబెట్టు

నడుపుచేయు యాత్రయందు నడిచినడిచి వెనుకబడితి
అలుపిగాని యాతనలతొ యాత్ర ముగియదెందుచేత?
గుడులు గోపురములు అవిగొ గోచరించి మురియజేయు
అంతలోనె చిత్రరీతి నగుపడకెటొ మాయమగును

తీవ నడచు మార్గమందు చీకటిపడువంత బోతి
వెలుగుకిరణ మందుకొనగ నిసుగులేక పయనమైతి
శాంత పర్ణ కుటి యది యదె చల్లగ మదిగోచరించు
నడచుచున్నకొలది జరిగి నను దూరము చేయుచుండు!

నీటిలోని చేపవలెను నిలువలేక నెట యీదులాడి
చేతులవిసెగాని దరికి చేరలేక విఫలునైతి
అవలిదరి యగపడునదె ఆత్మవిభుడు గనపడునదె
దరికి చేరుచున్నకొలది దరులు జరిగి దూరమగును

ఇటుల యాత్ర లెందుకేల? యీ ప్రయాన లెందుకిటుల?
నడుదు కొందు నాశలవిల నడుదు భ్రమయించెందు కిటుల?
నరుని బిచ్చివానిజేసి నటుడు నలుపులీల యాపె?
ఈ లీలల యంతుమాపి విలయమొసగి కరుణగావు!

శిల వలె నిల కదలవేమి?

శిలవలె నిల కదల వేమి? చిత్రమువలె పలుకవేమి?
మాటలేక కదలక నిటు మౌనముద్రలేల స్వామి!

భూముల నిను నడుగనైతె పురములఁ బడి గోరలేదు
పుడమిని గల సౌఖ్యరాశి పుణ్య ఫలము లడుగలేదు
ఒక్కచేయి జాచితినిదె ఒక్క వరము గోరితినిదె
నీదు చరణముల గలిగిన-పాదపీఠి జేయమంటి

చందమామ నిమ్మనుచును చందతార లిమ్మనుచును
నింగి నీలియందు తొలుకు నీలికాంతు లడుగలేదు
ఒక్కపలుకు బలికితినిదె ఒక్కదాన మడిగితినిదె
పూలమాల యందు నీదు పూవుగ నను నుంపమంటి

చక్రము నిను నడుగ లేదు శార్ఙ్గము నిను నడుగలేదు
భక్తుల హృది ధైర్యమిచ్చు పాంచజన్య మడుగలేదు
ఒక్క నామమును జపించి యొక్క చదువు చదివితినిదె
జయలు పెట్టు భక్తజనుల జయఘంటగ జేయమంటి

స్వర్గసుఖము లడుగలేదు స్వర్గఫలము వేడలేదు
యోగివరుల మౌనివరుల యోగవిద్య లడుగలేదు
ఒక్కపూవు విసిరితినిదె ఒక్కమాల వేసితినిదె
అభయ హస్తముద్ర యెదుట నిర్భయునిగ జేయమంటి

కామమేమిలేదు స్వామి కరుణత్రోవ వేడుచుంటి
సుఖము లడుగనేల? మరల దుఃఖమునకు త్రోవనేల?
సుఖము వలదు దుఃఖ మొలదు సుందరమగు నిన్నుదలచి
శరణమంటి చిత్తమందు దయ్యున నను జేర్చుకొనుము

జ్యోతి నేల విడిచితివిటు?

జ్యోతి నేల విడిచితి విటు, జ్వాల నేల విడిచితి వటు,
సుంత వెలుగు లేని నీకు యింత గర్వమెందులకిక,

నాడు ప్రభుని శుద్ధబ్రహ్మ నవ్యతేజ మొలికితివిగ
ఇప్పుడు గలవు నారిపోవు నల్పదీపకళిక వోలె
నాడు సుప్తి యమరసుఖము నేడు దుఃఖ యనుభవములు
ఇంతనైన విశ్వవిభుని వంకలేక భజనసేయు।

ఒనర నాడు వేదమందు ఓంకారము వలె వెలిగితి
పల్లెప్రజలు పాడు పాట పదమువోలె నేడుగలవు।
నాటి నిత్యసుఖముతోడ నేటి స్వల్పసుఖము గనుము
కంటినీరు గార్చుటేల, కమలనాథు నాశ్రయింపు।

నాడు ఋషులు ప్రభుని దలచు నవకవనము వోలెను గలవు
అరయ నేడు పామరజన యుక్తులము వలెను గలవు
శుచి మలినపు తారతమ్య చోద్యము లివి దెలిసెనుగద,
అహము నిన్ను వింతజేసె నహంకారమును పరిభవింపు

సుఖములపయి నాశచేత శుభునిపదము లొదిలితివిటు
సుఖము దొరుకదాయె నీకు దుఃఖములలొ తగులుకొంటి
సుఖము దుఃఖ పాప పుణ్య సుడులనుండి దరికిరాక
వలనుబడిన చేపవోలె వగచి యెగిరిపడుదువేల,

అహము విరిచి నమ్రతలను నాత్మశోధనలను వినుచు
జగతి సుఖపు టాశలేక జాగృతివయి నడిచిపొమ్ము।
మంచిపనుల నాచరించు మధురవ్రతము స్వీకరింపు।
సర్వలయుడు దనుఁగాని నిను సర్వమందుఁ గలిపివేయు।

వెంటవత్తు నీ వెనుకనె!

వెంటవత్తు నీవెనుకనె వేయికల్పముల జరుగగ,
జంట విడువ నెపుడు నీదు వెంటనంటి యుండెదవిక।

నీడవలెను ఛాయవలెను నీవెనుకనె నీదుముందు
నిన్ను క్షణము విడువననుచు నిశ్చయముగ బలుకుచుంటి।
ఇట్టి స్నేహబంధనములు నింతవనుచు నీకు తెలియు
కొంగువలెను నంటియుందు చెంగువలెను వ్రేలుచుందు।

తల్లివెంట పాలుత్రావు తరలివచ్చు పాపవలెను
నవ్వినవ్వి యేడ్చియేడ్చి నవ్వుతోత్సాహ జారగొందు।
చంకనెక్కి కౌగలించి చక్కనైన మోముజూతు।
పదములబడి యడ్డునిలిచి కదలనీను నడుచునపుడు।

గ్రుడ్డువేలువదిన పక్షి కూసవలెను నడచివత్తు
తల్లిపైన నీడతెక్కి మెల్లిగయొదిగుండె దెపుడు।
గింజ గింజ కలిచినోటి కివ్వ నందు కొందువేగ
నీవెనుకనె నేనతిగెద। నీయడుగుల బడి నడచెద।

నీడనుగద నీదురూపు। తోడవుగద నాతరువుకు।
నన్ను వేలుబలచు తలపులెన్నడైన చేయబోకు।
నిన్నుమదిని మఱచిపోను। నిజముసామి ప్రతిన యిదిగొ।
నీవులేక నేనులేను। నీవికాన లేనునేను।

ఎన్నొ యెన్నొ జన్మలెత్తి యేను తుదకు నరుడనైతి
సందుగొందు దారులెన్నొ। సందియముల ప్రోవులన్ని।
మనసుమాట వినకడగను మర్మముగను దెలిపితినిటు
'తావు' లేక 'దూరు' విన్న కలకాలము నంటియుందు।

వినయ వాక్యము

పదునెనిమిది వర్షముల క్రిందటి విషయము. కీ, శే. పగిడిమర్తి రామకృష్ణయ్యపంతులుగారు తెలంగాణమునందలి నల్లగొండజిల్లా నక్రేకల్ సమీపమునగల చెరుకుపల్లి నివాసులు, ఆగ్రామ పురోహితులు, కారణాంతరములచే వారు విజయవాడయందుగల బ్రాహ్మణవీధిలో నివసించుచు, పౌరోహిత్యవృత్తిచే జీవించిరి.

శ్రీ రామకృష్ణయ్యపంతులుగారు పండితులుగాని, కవులుగానికాదు కాని భారత భాగవత రామాయణాది బహు గ్రంథములందలి పద్యములు, కీర్తనలు వారికి కంఠస్థములు, రామదాసు, కబీరుదాసు మున్నగు భక్తవరుల గీతములను వారు శ్రావ్యముగా పాడుకొనుచుండెడివారు. స్త్రీల పాటలు, కూచిపూడివారి యక్షగాన కీర్తనలు వారికి నిత్యపారాయణములు, పరమేశ్వరుని మనసార నమ్మిన భక్తులు.

అనాథుడనైన నన్ను పుత్రప్రేమతో వారు పెంచి పెద్దచేసిరి. వృద్ధాప్యపు చివరిదశలో వారువ్యాధిగ్రస్తులైరి. వారిస్వగ్రామమైన చెరుకుపల్లికి వారిని తీసికొనిపోయి నేను సేవ చేయవలసివచ్చినది. ఆసమయమందు వారు భగవంతుని గూర్చి అనేకములైన కలవరింతలు పలవరింతలు గావించెడివారు. వారి స్వగతములనుండి వెలువడినవే యీ భక్తి గేయములు. స్మృతిహీనమైన యాదశలో వారు గావించిన మధురప్రలాపములను, సుగంధవచనములను, పూవులుగా యేరి మాలగా గ్రుచ్చితిని వారి స్మృతి చిహ్నముగా నేటికి పుస్తకరూపమున ప్రకటించితిని.

ఇందలి గేయములు మధురభక్తితోగూడి రాగయుక్తములై పాడుకొనుటకు వీలుగా నున్నవని భావింతును. ఈవిధమైన నాయత్నము రసజ్ఞులకు యేమాత్రము భక్తిభావము రసానందము గలిగించినను నాకృషి ధన్యమైనదిగా భావించుకొందును.

విధేయుడు,

ప్రచురణ కర్త.

రచ్చకెక్కి నలుగురబడి

రచ్చకెక్కి నలుగురబడి రద్ది నేనె బడుచునుంటి।
గుట్టమీద కొలువుదీరి గుంభ్రాయిగ నుంటివయ్యా।

నన్ను ప్రేమ వస్తువనుచు నన్ను గరుణ గాంచువనుచు
లోకమునకు దాటి నేను లోకములలో దిరుగుచుంటి
లోకమంత నన్ను జూచి లోలుడనుచు బరిహసించు
నీవుదావు। కరుణరాదు। నీదు నిష్కృతి నటుల।

నీదు నామ చింతనలతో నిఖిలమంత మఱచిపోతి
అన్నపానరుచుల నన్ను అసలు మఱచిపోతివిగద
బంధుమిత్రులంత జేరి వరగపిచ్చిదన్ని నవిరి
పట్టిచూడవేమి స్వామి। పరగమునను చింతవంత।

వల్లరాయి కలవటంచు నలుగురు నిను వారిపోయ
భక్తజనుల ప్రేమ ప్రభువని వనుచు యెదురు పలికితిగద
నిను గుణించి వాదులాడ నిలుపవేమి। నాదు వెనుక
నిన్ను నిందచేయువారి నీవు రక్షచేయదగున।

"ఇన్ని యేండ్లనుండి నీవు ఇంతభక్తి సలిపితి విటు
ఒక్కసారి జూచినావ। యొసర నీదు స్వామి" యనుచు
ఎటుల తెప్పగలను స్వామి। ఏమనుదును నోటితోడ
ఒక్కసారి కనబడు ప్రభు। ఓసరిల్లి ప్రెముక్కెదరిక।

నలుగురనిటు తేలనైతి। నలుగురనిటు హేళనైతి।
ఇటుల నిను గుణించుచున్ని యుక్కటునను దెప్పుకొంటి
కాదు, కాదు, విట్టిదంత ఓర్చనమగు పరీక్షయేమో।
శ్రీచరణములిటు నిలుపుము। చిత్తమర్పణమును జేతు।

కలకాలము నుండి ఋషులు

కలకాలమునుండి ఋషులు కనగలేని నీదురూపు,
అల్పబుద్ధినైన నేను నలసి యెటుల జూతు స్వామి?

వసుధయంత గానబడెడు వస్తుజాల మంతగూడ
అణువుల సమ్మేళనమట, యణువులు పరమాణువులట,
పరమమైన యణువునందు పదవిదీప్తియుండు నంట
అణువుజూడ జాలను పరమాణువు నెటుల గనుగొనెదను?

సర్వమునంటు గిరులపైని నదులపుణ్య సలిలమందు
నల్లరాతి శిలలయందు పాలరాతి ప్రతిమలయందు
నీ విరూప విమలఛాయ నిర్మలముగ నిలుచునంట
కోరియిల్లు కదలలేను కొండకోన లెటుల బోదు?

కానిపించు వ్యోమమందు గానబడెడు ఇనుడుగాక
కోటిసూర్య కాంతిగూడి కోటిసూర్యులుందు రంట
కోటిసూర్య మహసుల మతి కోరి దీప్తి నిత్తువంట
దీపమునకు జూడజాల, దివ్యమహసు లెటుల జూతు?

భక్తి విరిసి సత్యమందు రక్తికెందు యోగులందు
యజ్ఞయాగ తపములందు యాజ్ఞికజన ధ్యానమందు
తపములందు జ్ఞానులందు తత్త్వమందు నుండువంట
యజ్ఞయాగ తపసు లేచట, అయ్యో, అయ్యో, యెచటనేను,

అల్పులందు నల్పరవ్రతు, ఖలులయందు ఖలుడనేను,
మనసునిల్పి విన్నజేరు మర్మమెఱుగు యుక్తిలేదు,
దివివిభునిని నిండియున్న దివ్యప్రభల వెదకజాల
పక్షపాత దృష్టిబాపి భవబంధము దొలగజేయి,

వందన మిదె పంతులయ్య!

వందనమిదె పంతులయ్య! వారధి నిల దాట జేయి!
ఓనమాలు నేర్పుస్వామి! ఒకటి రెండు మూడు నేర్పు!

సత్యమేదొ తెలియజేసి సత్యమైన జ్యోతి జూపి
సత్యదేవు సాక్షి జేరు సత్యపథము దిక్కు జూపు
చిత్తమిదిగొ పంతులయ్య తెరచి జేసి యదర జేసి
మంచిచదువు చెప్పి నన్ను మంచి మనిషి జేయుస్వామి

పావనమగు యీ ధరిత్రి ప్రాణికోటి కంతటికిని
అలరి పీడ జేయకుండ నాజ్ఞలన్ని నేర్పునాకు
పరవనితల దల్లులవలె పరగనేను దలచునటుల
శుద్ధభావ సదయహృదయ సూక్ష్మములను బోధజేయి

పరధనముల పరసొత్తుల పాలునొందువాడగాక
ఉన్నదానితోడ తృప్తినొందునటుల పారమియ్య
గుంటితులను దీయజేసి గురుబోధను జేయి నాకు
ఆశలనెడి కలుపుమొక్క లన్ని హృదిని దొలగజేయి

ప్రేమకరుణ భావములతొ పెన్నిధియగు హృదయమిచ్చి
పరుల సుఖముకొఱకు నేను సర్వములను నొద్దునటుల
దండకొయ్య వేసి నాకు భాగవతము బోధజేయి
భారతమున కృష్ణునివలె భవ్యగీత బోధజేయి

అహము నేత్యజించునటుల యఱచి తిట్టి కొట్టి తెలుపు
వినయబోధజేయి నాకు విశ్వమంత నేజయింప
కాలపేశులంటగట్టి కలచి తత్త్వబోధజేయి
మానవత్వ మర్మమంత మనసుదట్టి తీర్థమవగ

ఎంతదూర మీ పయనము ?

ఎంతదూర మీపయనము, ఎంతకాల మీ ప్రణయము,
చెలగి హర్ష లోకములతొ ఆలధిసీదు ఎన్నినాళ్లు,

పూవుపూచి రేకవిరిసి పులకరించు నాదుమదిని
తావిరూపు నన్నుచేరి తనువు పరిమళింతు వేళ,
క్షణము నిలిచి కనులుతెలిపి కలగి వేగ జనెదవేల,
తాపమునను వాడిరాలి తనువు ధూళి గలుపుచుందు।

నింగివీధి మేఘమువలె నిలిచి తిరుగు నాప్రియుడున
హృదయవీధి మెఱపు మెఱసి సదయహృదయు దర్శనమిడ
కనులు తెఱచి జూచునరికి కనుమరుగయి దాగెదవెటొ
కంటినీటి లోకములను గరిగి భూమి దడుపుచుందు

పుడమిరూపుదాల్చి నేను పులకరించి జూచునరికి
నీలమేఘ శ్యామునివలె నింగి నాట్యమాడెదుగద
చాపుచేరి సేదదీర్చ దయనుదలవ వెందుచేత,
మాటమంతి వలపుతేని మగనిప్రణయ మెందులేక,

వనముదాటి గిరులుదాటి శూన్యమునకు దోవ నాదు
నీదురూపు దాల్చినన్ను పిలవవెందుచేత స్వామి,
దారికాచి అడ్డునిలచి దయనుదలప వెందులకిటు,
ఎందుకింక నెంతదూర మీ పయనము నేను నీవు,

తప్పు నేను తెలిసికొంటి తగవులేదు నీకు నాకు
నీవు నేను నేను నీవు అనుకొనుటయె నాదు తప్పు
తెలియుచుండు మనసు నిన్ను నాదుబయట జూడదగున,
మదియందున్న నిన్ను కంటిలోన జూడదగున,
చేతులెత్తి మ్రొక్కుచుంటి, స్వీకరింపు కరములూని।

ఎన్నిమార్లు రమ్మనెదవు?

ఎన్నిమార్లు రమ్మనెదవే? ఎన్నిమార్లు పొమ్మనెదవు?
యాచకుడని నను దలంచి యాతనలను బెట్టవలదు

నిదురలేచి లేవగానె నీదు స్మరణజేయుచుంటి
నీదుచిత్ర పటముతే నిన్ను ముందు జూచుచుంటి
చేతులెత్తి మ్రొక్కుచుంటి చేయిచాచి యడుగుచుంటి
ఏది! నీదు కరుణ దాన మిచ్చి నన్ను గావరాద

మాల ద్రిప్పి జపము జేసి మదిని నిన్ను భక్తిదలచి
అర్చనముల పూజజేసి యలరి కీర్తనల బలికితి
ఆత్మప్రదక్షిణము సలిపి యహరహము నడుగుచుంటి
ఏది! నీదు కరుణరాదు! ఇంతకుంత రాల్పవుగద

సాయసంధ్య వేళలందు సరిగ నిలుతు కోవెలందు
మంగళముగు నీదుచరణ మధురగానములను విందు
మంత్ర పుష్పహారతులను మరి మరి తిలకించుచుందు
ఇంత పూజలందిగూడ ఏది? నన్ను బ్రోవవుగద

నిదురబోవు సమయమందు నిన్నె మదిని దలచుచుంటి
నిదురలోయి నపుడుగూడ నిన్నె కలవరించి పిలుతు
ఇంకనెప్పుడు నెటులయడిగి సంకటమును బాపమనను?
ఇంతలో ప్రభుడవందు నిపుడెగాద నాకుదెలిసె

ఇన్నిసార్లు అడుగవలెన? యిన్నిమార్లు వేడవలెన?
నీవు దానమివ్వలేవు నీకు త్యాగశక్తిలేదు
ఇంక నన్ను దానమడుగు నిచ్చెదనిక ఉన్నదంత
అందుకొనుము చేయిచాచి యాత్మయిదిగో స్వీకరింపు!

ఒక్క శపథ మూనితి నిదె

ఒక్క శపథ మూనితి నిదె ఒక్క వ్రతము పట్టితినిదె
నిన్ను జూచు నంతవఱకు క్షణము శాంతి నొందననుచు

అలలవోలె హోరులెత్తి ఆహరహము నినుదలచుచు
శీతకాల మేఘమువలె శీఘ్రముగను బరువులెత్తి
ఆ దిశలను నీదిశలను అంతట నిను వెదకుచుంటి
నీ కొఱకయి యీ యిడుమలు నీ కొఱకయి యీ సొగయుట

ఆపరకను ఈ పరకను అరనిముసము శాంతిలేక
విదినిరామములను మఱచి నిసువులేక చింతనలతొ
పిచ్చుకెటుల గూడుకొఱకు ప్రిదిలి బాధనొందినటుల
నేనుగూడ నటువలె ప్రభు। నీకొఱకయి కుందుచుంటి

దూరదూర సీమలందు దుర్గమమగు కొండలందు
మధువనముల పుష్పములలొ మధువునంత ప్రోవుజేసి
తేనెటీగ యెటులగూడు తెచ్చునేనె శాంతిలేక
అటువలె ప్రభు నీకొఱకయి అహరహమును దిరుగుచుంటి

వేగుచుక్క పొడవగానె వేగలేచి వినుతిసేతు
మేలుకొలుపు పాటపాడి మిగుల నీదు భజనసేతు
స్నాన సంధ్య జపముచేత సావిత్రి స్తవముచేత
దినమునంత నీదుస్మరణ దీక్షతనయి చేయుచుందు

సజ్జనులతొ స్నేహమాయె సాధువులతొ సంగమాయె
నిదురబోవు నంతవఱకు నీ గురించి తలచుటాయె
చేసితి శపథమును నిన్ను జేరువఱకు నాగననుచు
నా శపథము నెగ్గజేయి నాకు శాంతి గలుగజేయి।

జగతిలీల నీవె కాద?

జగతిలీల నీవెగాద, జగతివెలుగు నీవెగాద,
జగములోని చేతనజడ జాగృతంత నీవెగాద,

క్షణమునందు సుఖముగూడి సరసరీతి నవ్వుచుందు
నిముసమందె వేదనలతొ నిండుమదిని రుదనజేతు
హాస్యరుదన గీతిబాడి యభినయింతు లెందులకొ,
సుఖము దుఃఖమసలు లేవొ, సూనృతములు కావొయేమొ,

అంతలోనె యాసలన్ని వంతబాడి నటులనుందు
అంతలోనె విఫలుడనయి యార్తవముగ ఘోషచేతు
ఆశవిషాదముల గీతి నాలపింతు లెందుల కిటు,
ఆశవిషాదములు నిజమ, అభినయముల మనసున కివి,

బంధుమిత్ర జనులతోడ బరవసింతు నొక్కక్షణము
పరవశించి క్షణములోనె పరివేదన రూపుమారు
పారవశ్య వేదనలిటు పరిహసితమొ నిజములొ మది,
నాదుమదిని నలుముకున్న నలుపుతెలుపు ఫలితమేమొ,

చిత్రముగను జగమంతయు చిత్తమునకు దోచుచుండు
నిజమదేదొ, కలయదేదొ, నిలకడగను బోధపడదు
శాంతినిచ్చు పథ మదేదొ సరిగదారి తెలియలేక
నాటకమున నటునివోలె నలుదెసలను దిరుగుచుంటి

పుట్టుగ్రుడ్డి నేను స్వామి పుడమిరూపు తెలియలేను
శోక సుఖదజలధియందు బ్రతుకు కలుపలేనుస్వామి
జగతి మాయజాలమందు విగతకల్మషడను గాను
వెలుగుజూపి యూత మిచ్చి వేగ నన్ను గలుపుకొనుము

బ్రతుకువిరాది బ్రభువులరోసి

బ్రతుకుమీది భ్రమలుద్రోసి ప్రణతులిడితి మోకరించి
నీవె నిత్య ప్రభుడవంచు నిండు మనసు కావుమంటి

చివురుటాకు రెమ్మలందు చిత్రముగను పూవుపూసి
దినములోనె వాసనుడిగి దక్కలేక ధూళిగలియు
త్రుటివి గలుగు సౌఖ్యమునకు తూలిపోవనేల జగతి?
సుమము రాలినటుల రాలి సుప్తినొంది వాడిపోదు

నవవసంత కాంతిలోన నవనవంతో చివురుతొడుగు
శిశిరఋతువు తొంగిచూడ చివురులన్ని పండుబారు
ఒక వసంత శోభనమున కొనర కాలిగత్తెతల
ఆకుపండి రాలినటుల యిటులనేను రాలిపోదు।

వసుధయందు కనులజూచు వస్తుజాలమంత యిలను
ముందొ వెనుకొ రేపొ మాపొ మూలమ్ముగను నాశమొందు
విశ్వరచన వింతకథకు వివరమేదొ బోధపడదు
సృష్టిగమన విలయము లీల దృష్టికంది బోధపడదు

సృజన విజన మర్మములను సూక్ష్మముగను దెలిసికొంటి
సృజనకర్త బాలకుండు సృష్టియతని బొమ్మరిల్లు
అణువణువును జగతియంత యతనిచేతి యాటబొమ్మ
ఆదినంత కాలమాతి యులసి విసరి నేలగొట్టు

బాలకుడని పరిహసింపఁ దగ యదేల దేవదేవ
పాపలందు నవ్వునవ్వు పరమపురుష ఏమెకాక?
నన్ను నాదరింతువేవి నాదు స్వామివంచు దలతు
పరగ నన్ను బ్రోవదున్న పాపమంతు పరిహసింతు

నీదు తప్పు లెంచవేమి ?

నీదుతప్పు లెంచవేమి? నీ నడతల మార్చుకొనవు
ప్రభుని తప్పులెంతువేల? విభునినింద సేతువేల?

నిశ్చలముగ మనసునిలిపి నిండుప్రేమ నిలిచినావ?
నిర్మలముగ మదినిదలచి నీదుస్వామి దలచినావ?
నోటస్వామి యని బలికెదు నెటకో మనసు నంపుచుందు
ఇదియభక్తి? కాదు కాదు - నిది చపలము నిశ్చితమగును

లోకచింత నొదిలితినని లోలత బలికెదవు నెపుడు
కోర్కెలవలు పెనుగులాట కూర్మి నిలుద దొక్క క్షణము
క్షణము మౌనమూనవుకద మనసులోని కదలికలను
కోర్కెలెన్నొ కోరికోరి కొండలెన్నొ యెక్కెదవిక

ఎంతమంది మానవులతో నెంతచిత్ర స్నేహములను
మాటలెన్నొ బలికెదవిల మధువులెన్నొ నొలుకుచుందు
పరులమనసు నొచ్చునటుల పరుషపదము లెన్నొబలికి
కంటనీరు గార్చునటుల గాయిచ్చు వెన్నొదవిల

చీమచిటుకుమని గలచిన చిరిపివేతు వెందుచేత?
పాముజూచి వెఱపునంది పారిపోదు వెందుచేత?
పక్షిపైరు ప్రాలకుండ పరగ మంచె నెక్కితివిల
ఇన్నియూళలుంచుకొనుచు విభునిచేర గోరదగున?

అవునుస్వామి నాదెతప్పు ఆత్మపలుకుమాట నిజము
నిశ్చలముగ నిన్నుదలచి నిమసమైన గొలువలేదు
కోరికలతో యాచనలతో కుందుచుంటిలోకమందు
నిందలాడి తప్పునాదె నిందితినిదె క్షమ నిమ్మ

ఎన్ని బాధలైనగాని !

ఎన్ని బాధలైనగాని యెన్ని యిడుమలైనగాని
నీకొఱకయి యెదురుచూతు, నిశ్చలమగు దీపమువలె,

తేనెటీగ యడవులన్ని తేనె కొఱకుఁ దిరుగునటుల
మధువుగ్రోలునంత వఱకు మధుపమెటుల శాంతి గొనదొ
నేను గూడ శాంతిగొనను, నిన్నుఁజూచునంత వఱకు
నిశ్చలముగ నిచ్ఛ వెదకి నీపదముల నాశ్రయింతు

సరితవేగ జరుగుచుండు నొరిగితిరుగు మలుపులెన్నొ
దూరయాత్ర లెన్నొ సలిపి దుముకు తుదకు సాగరమున
సరితవోలె నేను గూడ సరగున పయనించి తుదకు
నీయనంత సంద్రమందు నేను చిన్ని తరగనౌదు

పూలతీవె కొమ్మఁబ్రాక పూనిలేచి లేచి పడును
తుదకు కొమ్మఁబ్రాకి గ్రుచ్చు తొడుగు మధురప్రేమ ముడుల
నేనుగూడ నిన్నుదొంగ నిలిచి పడుచు నిన్ను గ్రుచ్చి
మృదుకరములచేత నీదుమృదుపదముల ముడులువేతు.

సహజ మధుర కాంక్షలన్ని సత్యములయి జరిగితీరు
ఏది యెవరుకోరుదురిల యది జరుగును స్వామిదయను
నేదారేటొ, యంతెగాని నిశ్చయముగ జరిగితీరు
కథకు మొదల దెటులగలదొ, కథకు తుదయు నటులయుండు.

నీపదముల యాశలన్ని నిలిపి నిన్ను జూచుచుంటి
నామదిగల వలపు సుడులు నదులవోలె చెలగిలేచె
నీదుస్మరణ నా పెదవుల నిరతము పలికెడి పలుకులు
విశ్వవిభుడ, కనికరించి వేదనలను బరిహరింపు.

వరము లడిగి వ్యథనుంజేయు

వరములడిగి వ్యథనుజేయ, వాంఛలడిగి భ్రమంగదీయ,
విలువకుండ నన్ను ధరను నేలబూదిచేసి గలుపు,

అంబరమున తారవోలె నలరుకోర్కె లేదు స్వామి,
చుక్కలందు చంద్రునివలె చొక్క నాకు రక్తి లేదు,
దివ్యకిరణ మండలమున దీప్తనవగ రక్తి లేదు,
నన్నుధరణి జన్మనీక నాదు బావు మాపివేయి,

వరము లిత్తు వేమొ నీవు వరముల మఱి నేమగుదును,
మత్తునగుదు మత్సరమున మదముచెంది వ్యవహరింతు,
కన్నుమిన్ను గానకుండ కఠినమనసు నయ్యెదనిక,
మొదటికొత్తు భ్రష్టుడనయి మోము వ్రాల జనులునవ్వ,

లోకనాథ, తెలిసికొంటి లోకమందు భక్తజనులు
కోర్కెలంటి సుఖములంటి కూర్మిమోద మందలేదె
నేను సుఖము లందగలనె నీవరముల తీవసంది,
వరములేల విశ్వభర్త, వచనమిమ్ము కరుణబ్రోవ

కనుట వినుట కాదు స్వామి, గలిగినమది యనుభవములు
పొందుచుంటి కావున నిటు కోరుచుంటి యెదురునిలిచి
వరములొద్దు, కోర్కెలొద్దు వరుసలెన్నొ కలుపబోకు
నీవెనాకు వరసవాని నీవెనాకు దిక్కుమొక్క

వారసుడవు నీవు నాకు వ్రాయుచుంటి నాదు వీలు
కర్మబంధనముల నీకు సర్వ మర్పణములనంటి
పంచభూతములను గలుపు వరగ నాకు జన్మనీకు
నాదునాత్మ విమల సుమము నవవిధులుగ స్వీకరింపు

సఖుడవంటివి సఖియవంటివి!

నెలలుగడచు చుండె చంద్రకళలు హెచ్చి తగ్గుచుండె
చంద్రవంక పూర్ణమగును? పూర్ణబింబ మరిగిపోవు
నా హృదయము పూర్ణమగున? నాయెడావు నీవురావ?
ఇటుల తెల్లవారునేమొ? యెదురు జూచి నాదు బ్రతుకు

తార లంబరమున పొడిచి తళుకు మినుకు మనుచు మనుచు
ఒక్కటొకటి మింటకెక్కి ఒక్క టొకటి యస్తమించు
విదురమాని రాత్రియంత నీకొఱకయి యెదురుజూతు
తెల్లవారుచుండె రోజా చల్లగ నొక్కటు లాపు

చూపుతగ్గె గళముతగ్గె। ప్రసుక్కె సుగడు। దేహమంత
మోము కాంతి క్షీణమాయె మునిమునచ్చె నే తికెక్కి
దామలపైని చెలమంపి పూవి జూచుచుంటి స్వామి
ఇప్పుడైన రావవేగ। యుటుల యిటుల పేనుకలావు

ఇంకవిన్న జూడనను చిలిబి దిగులొంది బ్రతుకి
కంటికోత మిటులనేను కడనలమటి గురియుచుంటి
అస్తమించు తారవలెను నస్తమయము నొందుచుంటి
నీవు లేవ? యున్నలావ? నీ బలవల బూవుజూడు

సాంప్రదాయములు గలిగిన

సాంప్రదాయములు గలిగిన యింటి యాడపడుచు నేను
నీ సిరతలం మెచ్చవింక నీదుగారి నడువవింక

పట్టుధోవతులను గట్టి పట్టు వస్త్రములను జుట్టి
పూలు చేతబట్టి పూల రంగవల్లె వెదలిలవిగ
ఇంటనున్న చెలికాదాసి ఇంటినీరు ధారలాలంక
ఉలు బరిగి వాహనముల ఉత్సవములు జరుప నీకు

ఒక్కమాట ఒక్క పత్ని ఒక్కబాణ మనుచు తెలిపి
సేరమంత తిరిగి నీవు దేశదేశములను గద
గోలకొండ లంకగూడి వచ్చితివు సీత తోడు
గరికొంతను నేయిలిని పరిచారలు వచ్చిరి

బంగారు గోత్రములను తేవి కోటినుండి జేరుచుట
తలుపు పట్టుచు గిరదిగా దర్శనమును జేయుచుంట
అంటరాని వారిగలసి యాలింగన మొనర్చితోల
పట్టినంత చూడజాల పుట్టినింట కేనుతోడు

సాంప్రదాయ గర్వములతో చదువుపిడి తగవులాడి
అల్పవిభుని మధుర్యలోయతు అపుగ్రపేమ గొలుపోతి
ఇట్టెవచ్చి స్వామికరుణ నట్టటొందు జనులనడుగ
అహములేనివారె ప్రభువు నాత్మకైన చుట్టమంట

అహాముపలన నీ విధముగ నన్నిపనులు ధ్వంసమయ్యె
అహముపలన తీవతమున నాత్మవిభుని బొందనైతి
అహమునొదిలి వినయముగను నచ్యుతునిదె గొలుతువింక
అరవిరేమి యిష్టమగునొ యాపనులను జేయుచుందు

వేడ్కకొలుకు గాదుస్వామి

వేడ్కకొలుకు గాదుస్వామి వేడి నిన్ను నిలుచుట యిటు
పూవుతేనె పుష్పాదులను గ్రుచ్చి వింజామరలివ్వ

తరులకొమ్మ కొమ్మలందు తరుణమునగు మొత్తలందు
పూచిన పుష్పరేకల మాధుర్యమయ్యె నా హృదయము
వేడుకకయి కాదుస్వామి వేడి నన్ను నిలుచుట యిటు
సుందరమగు నాదు హృదయ చందనమును నీకివ్వ

నింగినీలి యంబరమున నిలుచువేళ తారలందు
చందమామవంటి పూర్ణ చాటుకల నా హృదయము
ఆటలాడగాదు నిన్ను నరుగు రెంటుమని నిల్చుట
పూర్ణహృదయ బింబమునిది మూర్తి చేయ నీ పదముల

ఉదయసంధ్య మసకలందు కదలు వెలుగురేఖలందు
సుప్రభాత అరుణాల కిరణము నా హృదయము
రాసక్రీడ సలుపగాదు రమలనన్ను కోర్కెగాదు
రుచియగు నా హృదయరేఖ క్షితిమందు గలుపుటకయి

నింగిపుడమి కలిసే క్షితిజ సంగమమున సుందరివలె
అందమైన వనరేఖా సుందరములు నా హృదయము
ఆశతోమ తీర్చుకొనగ సరసిగాదు నిను నిలుచుట
అందములను నాదు నీదు సుందరమున గలుపుటకయి

ఈ విరహము వేదనముల విటుల నిన్నునే నిలుచుట
మత్తుకొలుకు గాదుస్వామి మరులుకొంది గాదుస్వామి
కోర్కెకొలుట గాదు లేక కోర్కెదీర్పమనియు గాదు
కొసను మిగులబోవు నాదు కోర్కెలన్ని ద్రుంపమనుచ

కాఱుమబ్బు పొరలయందు

కాఱుమబ్బుపొరలయందు కాంతిరేఖ యొచ్చటిదట
దిశలుక్రమ్ము చీకటులందు దీపకాంతి యొచ్చటిదట

నిన్ను జేరు కాంక్షగూడ నిఖిలమంత నేత్రమించి
అంధకార తమసులందు పరుగుచుంటి నీ కొఱకు
కారుమబ్బు లావరించి నాపైబడు లీకమైన
నిర్జనమగు యీ స్థలములు నిఖిలము గిరిపొద లడవులు

ఈ మనసుకు తలపులెన్నొ పట్టిదాట దారులెన్నొ
ఇటులె బోవుచుంటి నడచి యలుపుసలుపు మాటి కనగ వినక
క్రోసులెన్నొ నడచితినిటు క్రోసు గింక నడిచిపోదు
కోర్కె దీనసంతోషముల కోసమనే నిటులె నడతు

గిరులవెన్నొ యడ్డునిలిచె గిరులనన్ని దాటిపోతి
నదులవెన్నొ యడ్డునిలిచె నదులనన్ని దాటితిని
అడవులెన్నొ దారినిలిచె యడవులన్ని దాటితిగద
ఇంకనైన గానరాదె? ఈశ! నీదు నాలయంబు

ఏమిజరిగె నా మనసున నిటులనయ్యె చిత్రముగను
కోర్కెలన్ని దీరినటుల కోర్కెలన్నియును నశించె
కామములన్నియు నశించి శాంతమేదొ గలిగినటుల
నిన్ను జూచినటు నటింతు నిజమ? చెపుమ? యంతయునిది

కాఱుమబ్బు పొరలలోన కాంతిరేఖ జూచుచుంటి
చిక్కనైన చీకటులను దీపకాంతి జూచుచుంటి
అణువణువున చిత్రముగను నిన్ను జూచుచుంటి స్వామి
నేను దీపమునను గలనా? నిశ్చయము దెలుపలేను.

నీదు తప్పు లెంచవేమి ?

నీదుతప్పు లెంచవేమి? నీ నడతల మార్చుకొనవు
ప్రభుని తప్పులెంచువేల? విధునినింద చేయువేల?

నిశ్చలముగ మనసునిలిపి నిండుప్రేమ పిలిచినావ?
నిర్మలముగ మదినిదలచి నీదుస్వామి దలచినావ?
నోటస్వామి యని పిలిచెదు నెటకొ మనసు నంపుచుందు
ఇదియభక్తి? కాదు కాదు - నీది చపలము వికృతమగును

లోకచింత నాదిలితినని లోలత పిలిచెదవు నెపుడు
కోర్కెలపయి పెనుగులాట కూర్మి నిలుపదొక్క క్షణము
క్షణము మౌనమూనవుకద మనసులోని కదలికలను
కోర్కెలెన్నొ కోరికోరి కొండలెన్నొ యెక్కెదవిల

ఎంతమంది మానవులతొ నెంతచిత్ర స్నేహమిలను
మాటలెన్నొ పలికెదవిల మధువులెన్నొ నొలుకుచుందు
పరులమనసు నొచ్చునటుల పరుషపదము లెన్నొపలికి
కంటనీరు గార్చునటుల కాలుచిచ్చు పెట్టెదవిల

చీమచిటుకుమని గుట్టిన చిదిపివేయు వెందుచేత?
పాముజాడ వెఱపునంది పాఱిపోదు వెందుచేత?
పక్షిపైకి ద్రువ్వాలకుండ పరగ మంచె నెక్కితివిల
అన్నియాకలుండుకొనుదు విధునితీర గోలదగున?

అవునుస్వామి నాదెతప్పు ఆత్మపలుకుమాట నిజము
నిశ్చలముగ నిన్నుదలచి నియమమైన గొలువలేదు
కోరికలతొ యాచనలతొ కుందుచుంటి లోకమందు
నిందలాడ తప్పునాదె నిలిచితినిదె శిక్ష విధుము

నాకెవరును లేరు జగతి

నాకెవరును లేరు జగతి నాదు కష్టముల హరింప
నే నెవరికి గాను జూడు, నిన్నె కనినె నమ్మితిలను

ఎవ్వరెవరో చుట్టములట యెవ్వరెవరో బంధువులట
చూడన ఈ జగతిలోన చిత్రముగద, చోద్యముగద,
ఎవరికెవరు చుట్టములిల? యెంత చిత్ర స్నేహ రీతి
నే నెవరిని దరికి జేర నిన్ను దప్ప నమ్మను గద

బంధువులట నుండ నిమ్ము బ్రతుకెల్లను చిత్రము గద
పుట్టుటేమి? బ్రతుకుటేమి, గిట్టుటేమి చోద్యముగను
ఇంతలోనె యెన్ని యాశ లెన్ని యాస లెన్ని కథలు?
శాంతి తాను జాడగానగు శాంతి యెగుల నేలరాయు

జగతి స్నేహ నీరసములు క్షణము క్షణము మార్పునొందు
అంతలోనె యీడి పాడి యలరు సుఖము ననుభవించు,
అంతలోనె రోష శోక మగ్నులగుల వ్యథల నొందు
ఈ విచిత్ర ప్రకృతులను నే మనుచును మదిదలంతు?

బ్రతుకు జగతి చిత్రము గద, బ్రతికి సుఖము లొందజాల
అడుగడుగున వేదన గద, బరయు వ్యథరె ప్రతి జీవికి,
సుఖముల కయి పరితపించు సుఖము చేరి కందదసలు
గాయపడిన లేడివలెను కలగి మనువు లాడుచుండు,

జగతి యేల మమతలన్ని సర్వము త్యజియించితింక
నే నెవరికి దాపు జేర నీ పదముల నమ్మినాడ,
వేదనలతో నీ కోలుకయి వ్యథను జెందు రలహంసను
వినుము, హంసగాని మిదిగో, వేగ పరమహంస గలుపు

ఏ భగవంతు చేతిచలువో!

ఏ భగవంతు చేతి చలువో, యే పరముని తీపి చూపో,
ఈ జన్మమున నాదు కోర్కె యీ విధముగ సఫలమాయె,

తిమిర మంత తేలిపోయె కనులయందు కాంతి హెచ్చె
మదిని గలుగు విశ్వసించు బూతి క్రొత్త దనము వచ్చె,
గత దినముల నుండి యున్న గాసరాపు ఎటు జరిగెనో,
పూవు వలెను విరిసి నేను పులకరించు టెందుల కిటు?

నాడు యనెడి భావములిల … మొందె నాదుమదిని
'నాదు లేదు' అనెడు నూత్న నవ్య పథము దొరికె నాకు,
చిదిమిన దీప దీపమువలె క్రొత్త కాంతి గోచరించె
ఇట్టి త్యాగ సద్విషయము ఎట్టి దేవదూత చలువో,

నిత్య రహిత సుఖములందు నివసించి బహు విధముల
భక్తి యనెడి పవిత్ర దివ్య పథము నేడు కానిపించె,
స్వచ్ఛ నిర్మల గంగవోలె స్వచ్ఛమైన బలము దొరికె
భక్తి యనెడి మధుర రసము రక్తి మీర నిచ్చిరెవరో?

కోరికలను కోసలు తెగెను క్రొంబెడంగ దూరమేగె
శ్రీ పదములు … మదిని చిందులాడె సుందరముగ,
ఇంద్ర ధనువు వలెను చంద్రకాంతి సోనలవలె
పాలమీది మీగడవలె భక్తి చక్కనాయె నేడు.

విమలమైన నాదు మదిని వింత స్పందనలు గలుగును
జగతి పైని జగతి కర్త జాగృతులలో రక్తి లేదు,
పరమ పురుష, నీదు భక్తి సగమవలించి దప్పితి నృహా,
చిత్తమందు కరుణ దలచి శ్రీ పదముల చేర్చుకొనుము.

ఇదియె చివరి ప్రార్థనము!

ఇదియె చివరి మాట స్వామి, ఇదియె చివరి పాట స్వామి,
మాటమంతి యుండదు యిక మనసి నిసుము స్వీకరించి.

కదలలేను మెదలలేను మెదు [illegible] గత [illegible]
నీదు దారి నీ స్థలము నిలిచి [illegible]
చేతుల నిటు [illegible] [illegible]
కనికరించి యిప్పుడైన [illegible] [illegible]

కనులయందు పొరలు గ్రమ్మి [illegible] [illegible]
కనికరించి యరుగు [illegible] [illegible]
లోకమంత [illegible] నీ [illegible] [illegible]
నేదా రేపో, నాదు యాత్ర, [illegible] [illegible]

పలుక మాట వినగరాదు బ్రద్దలయ్యె చెవుల [illegible]
అలచి యలచి బంధుజ [illegible] [illegible] చంద్రు
చెవులయందు [illegible] చెలగు [illegible] ధ్వనులు
సన్ననైన మురళి వినగ జాలను విభ జన్మనందు.

అది తెప్పుడో [illegible] ఎప్పుడో, అదియు సరిగ తెలుపలేను?
నిదుర నెప్పుడు పోవగలనో నిజము నాకు తెలియదు గద,
గత దినముల స్మృతులు నన్ను గుంచివేయు [illegible] పురుష.
జరామరణ శోకములను జాగృతినయి తెలియు చుంటి.

తెలుపున దిక నేమిలేదు, తెలిసి [illegible], తెలప్ప నారు.
కనగలేను వినగలేను విసిరించలనిక [illegible]
ఇంక నిన్ను తెలుపను మతి [illegible] నిన్ను దలపను మది.
మరల జన్మమివ్వబోకు, మరల నిటుల వ్యథల నీకు.

[illegible]

వరము లడిగి వ్యథనుజేయు

వరములడిగి వ్యథనుజేయ, వాంఛలడిగి భ్రుంగదీయ,
విడువకుండ నన్ను ధరను నీలయాదిచేసి గలుపు,

అంబరమున తారవోలె వెలుగుకోర్కె లేదు స్వామి,
చుక్కలందు చంద్రునివలె చొక్క నాకు రక్తి లేదు,
దివ్యకిరణ మండలమున దీప్తనవగ రక్తి లేదు,
నమ్మిధరణి జన్మనీక నాదు దావు మాపివేయి,

వరము లిత్తు వేమొ నీవు వరముల మఱి నేమగుదును,
మత్తునగుదు మత్సరమున మదముతెంది వ్యవహరింతు,
కన్నుమిన్ను గానకుండ కఠినమనసు నయ్యెదనిక,
మొదలికొత్తు భ్రష్టుడనయి మోముత్రావల జనులునవ్వ,

లోకనాథ, తెలిసికొంటి లోకమందు భక్తజనులు
కోర్కెలంటి సుఖములంటి కూర్మిపొంద నుందలేదె
నేను సుఖము లందగలన? నీవరముల తీవనంది,
వరములేల విశ్వభర్త, వచనమిమ్ము కరుణబ్రోవ

కనుట వినుట కాదు స్వామి, గలిగినమది యనుభవముల
పొందుచుంటి కావున నిటు వేడుచుంటి యెదురువిలిచి
వరములొద్దు, కోర్కెలొద్దు వరుసతెన్నొ కలుపబోకు
నీవెనాకు వరసవాది నీవెనాకు దిక్కుమొక్క

వాకసుడవు నీవు నాకు వ్రాయుచుంటి నాదు వీలు
కర్మబంధనముల నీకు సర్వ మర్పణములనంట
పంచభూతములను గలుపు వరగ నాకు జన్మనీకు
నాదునాత్మ విమల సుమము నవవిధులుగ స్వీకరింపు

ఇంతటి నిక యీ కథసరి!

ఇంతట నిక యీ కథ సరి! ఇట్టి నేను గనలేద మతి
ఇంతటనిక యీ మోజసరి! ఇంక నిన్ను పిలువను మతి

ఒక యిపుడ జగతిలోని యార్తి వ్యథలు వినగ నగును
అటుపయిపుడ నిన్ను జేర నార్త ఘోష వినగ వచ్చు
ఇంట బయట చీకటిగద! యింటను బ్రదుకు బరువు గాగ
బ్రతుకు లేక బ్రతుకు చుంటి బ్రదుకు బరువు భారమవగ

అన్న వస్త్రములను పొంద నలమటించవలెను యిలను
నిలువ నీడ గాక వెదకి నింగు తన్ను లిడుచ వలెను
ద్రవ్య హీనులిలను గ్రుడ్డి గవ్వ విలువ జేయుదు గద
ఏమి సృష్టి స్వామి! నీదు ఈ ప్రపంచ చిత్ర రచన!

పరుల దుఃఖములను జూచి పలు విధముల మది కృశించు
ఒకటి కంట నీరు జూచి నాదు కనులు చెమ్మగిల్లు
ఏమి జూచి లోకమందు లేమి నాదు మరచి పోదు
ఏమి చేయలేక నేను ఇలను ముఖము దాచుకొందు

జీవకోటి వ్యథలు జూచి జీవ మేలయించు రోచు
ఏల యిటుల వికృతులను వెలయజేసి తిపుదమివి!
ఇలను జూడజాల బ్రతికి ధరను శాంతి పొందజాల
ఆర్తుల నిటు గావు స్వామి నాదరింపు ప్రాణుల నిటు

ఇదిగో! చిక్కి శల్యమైతి ఇదిగో నేను పోవుచుంటి
నాదు బ్రదుకు వేదనలతో నలిగి ముక్కలాయె గనుము
నాయుసుపుల నోములుచుంటి! నాదు వ్యథలు భస్మమవగ
నీవె జగతి నిలిచి మురియు నీదు చిత్ర నాటకమున

తెలుపన దిక యేమి లేదు !

తెలుపన దిక యేమిలేదు తెలపదలచి విన్నవింప
వివరముగను నాదు కదను విశదముగను దెలిపితి కద

లోకమందు నెవరులేరు, లోకు లెవరు నాకు గారు
ఆత్మజనుడు నీవె నాకు నంచు దోసిలొగ్గితినిటు
కథను దెలిపి చింత వలదు కరుణ గలుగ గావ మంటి
పూవు దళము చేర్చి పేర్చి పూలమాల గట్టినటుల

నీదు నామ స్మరణ దప్ప లేదొక పని వేరు నాకు
నీదు కరుణ సోకు వరకు నిరతము విదె నా పనియని
ఇంక నెటుల విశద పరతు, విది పలుకనె దెలుపలేదా?
తనర పూస పూస గ్రుచ్చి దారమునకు జేర్చినటుల.

నీయనంత గుణగణముల నిత్యము నిటు పాడెదనని
వినుమ జేరునంత వరకు నిదురబోవ ననుచు నీకు
ఎన్నిమార్లు వినతి జేసి వినయ మొప్ప దెలిపితి గద.
పాపనోరిని జేర్చి తల్లి పలుకు పాట నేర్పినటుల.

పాతపాట పాడ జాల, పాత పలుకు పలుక జాల,
పాత కథల దెలుప జాల పరవశింప నీవు నేమ,
నా మనసున యేమిగలదొ నియము మీర దెలిపి తెపురా.
చెప్పి జెప్పి విసుపు బుట్టె చెవిటివాడ వేమొ స్వామి.

మరల దెలుపుచుంటి స్వామి, మదిని గలుగు వాంఛ యేమొ
ఇంద్ర పదవి సుఖము లొద్దు చంద్రకాంతి సుప్తు లొద్దు,
మరల మరల జన్మ నీకు మరల మరల వ్యధల నీకు
అసలు నేను లేక నీలో నంతరింతజేయు స్వామి.

దివిజ మేఘ జలధి నుండి

దివిజ మేఘ జలధినుండి భువికిదారు బిందువునగ।
పుడమి తల్లి వేదనలను పులకరింప నేగు చుంటి।

స్వచ్ఛ శుభ్రకాంతి తోడ సచ్చదేవ కాంతవోలె
దేవగురుని దృష్టివోలె భువనమునటు నేగు చుంటి।
ఆదిదేవు కరుణ జూపు సభయ హస్త ముద్రవోలె
విశ్వ విభుని దూత వలెను వేగ నేను బోవుచుంటి।

ధరణి బీటవారి స్వామి దయను వేడ దోసిలొగ్గి
ఆర్తిని విని ప్రభుని పంపునంది తరలి బోవుచుంటి।
స్నిగ్ధ ముగ్ధ ధవళశ్వేత శ్రీలు విరియ బాలవలెను
అతి వాయార మొలకజేయు నవ్వురసగ నేగుచుంటి।

పుడమిపైని వ్రాలి భువిని పూర్ణతేజముగను జేసి
సత్య శుభద పథము జూపి నవ విధులను నింపితి గద।
సకల జీవ రాసి మిగుల సంతసింప ముదము నొంద
శిలల గిరుల కదిగి కదిగి నలుపు దెలుపు జేసితికద।

కుసుమములకు దావినిచ్చి కూర్మి రసము ఫలములకిడి
చిగురుల కతి క్రొమ్మెరుగుల చిగురులంద జేసితికద।
విశ్వమంత మంగళమయి వేల దీపములు వెలుగగ
బాష్పమునగు నాదు కనుల హర్ష బాష్పములు రాలికెను।

నేను నేడు లేను భువిని నే గలిగిన రూపులేదు।
అఖిలలోక సుఖము కొఱకు ఆత్మసర్పణమును జేసి
వరుల కాంతిలోనె సర్వ ఫలముల చవిగాంచితి నిటు।
ఇటులె నన్ను సృజనజేయ యుండవెన్ని జన్మలైన।

ఏ స్థలమున నీవుగలవో!

ఏ స్థలమున నీవు గలవో యాస్థలమున నేనుదేగ
నీదు నామములను బలికి నీపదముల సేవఁజేయ

నీలి మేఘములను నీవు నిలిచియుంట జూచి నేను
వనమయూరినయి నటనము నొనరసేయు చుంటినిగద
నాదురూపు, నృత్యగీతి నాట్యరీతి నచ్చెనుగద
నాదుభక్తి నీకు దెలియు నచ్చకెటుల యుంటువు ప్రభు

సుమసుమంబు మధువుగనము సూక్ష్మముగను నిండ జూచి
భ్రమరమునయి తూలి భక్తి భావగీతి బాడుచుంటి
నాదుభక్తి గీతినచ్చి ననపులకలు గలిగెన మది?
పులకరింపు గలిగినదని పూవుదెలుపు చున్నది పర

మధువసంత ఋతువునందు మదనుడవయి యుండ జూచి
కోయిలనయి మధువనమున కుహూకుహూయని కూయుచుంటి
నాకుహూ కుహూ స్వరములందు నవరసములు విరిసెన ప్రభు
విడువకేమి; నవచిగురుల విందు నివ్వ కలురంపగ

నేను నీకు సేవకుడను, నీవు నాదు స్వామివయ్య
అగ్నిహోత్రమునకు దర్భ యాజ్యములను బ్రోవుజేయ
మోత బరువులన్ని నేను మోసిసేవ జేసెదనిక
ఉండమన్న చోట నుండి యూడిగములు జేయుచుందు

ఓంకారము స్వామి నీవు ఒక్కనాడు వేరయితిని
నీపదరజకణము నేను నీయఖండ లేశనేను
నిను విడుచుట సంభవించె నేనెఱుగను శాపమేమొ
నినుచే కలిసిపోవుట యిక నిజము నాదు లక్ష్యము ప్రభు.

ఎన్ని జన్మలైన గాని/

ఎన్ని జన్మలైనగాని యీ భూమిలో సృజియింపుము
పుణ్యభూమి భారతిలో — పుట్టి గిట్టు నటుల జేయి

ఈ దేశపు సంస్కృతిలో నే సువర్ణ జ్యోతి గలదో
నా మనసున జీకటులను నలుదెసలకు జెదర జేయు
మణి మంటపమందు దీపమాలవోలె భాసిల్లును
శాంతి నిచ్చు నీ సంస్కృతి సంస్కారము నెటుల మఱతు?

ఈ దేశపు మునులు ఋషులు యే స్వర్గపు దేవగురులో
యాజుష మంత్రములు నన్ను నవుడె దేవతుల్య జేసె
మనిషిని మాధవుగ జేయు మంత్ర మెటుల గనుగొనిరో
భక్తి మీర స్తుతుల జేసి ప్రణతులిడుదు మోకరిల్లి

ఈ దేశపు కవి కల్పన యే భువనమునందు గలదు?
మందమందపు గొల్ల వలెను మనుజుల నందరిని పిలుపు
సత్యము శివ సుందరములు సౌందర్యము లడుగడుగున
విశ్వ విభుని జేరియులను విమలదారు లమరించిరి

ఈ దేశపు చతురశిల్పి యేవిరించి సహపాఠియొ
వెన్నపూస పిసికి నటుల వన్నె జేసె నల్లరాళ్ల
అపురూపపు శిల్పములను నడుగడుగున వెలయ జేసి
భువిని దివిగ జేసిన నా పూజ్య శిల్పులను స్మరింతు

విశ్వ విభూ! వినుము నాదు విన్నప మొక టాలకింపు
నీదు సేవ మాతృసేవ భేద మేమి లేదు గాద
స్నిగ్ధ మాతృ వదనమునయి శ్రీతిలకము నీవెగా!
జన్మభూమి జేరి గొలుతు చలియింపక భక్తి మీర

విజయ మంగళమును గూర్చు!

విజయ మంగళమును గూర్చు విశ్వ జనుల కంతటికిని
ఉన్నత పథమునను నడుచు నూహ గలుగ జేయు స్వామి

నిత్య స్వచ్ఛ శ్రీ కరమగు నమల పూర్ణ హృదయ మిచ్చి
జ్ఞాన పథము నందు నడుచు జాగృతులను గలుగ జేయు
లేమి హింస పీడ లింక లేశమైన మిగులకుండ
నీవు బిడ్డలందున నూతన నిత్య సుఖము గలుగజేయు

ఉత్తమ మగు లక్ష్యములను ఉన్నతాశయముల నంద
విడువని దృఢ దీక్ష గలిగి వెలయునటుల దీవెనిమ్ము
శూన్య హీన భేదభావ ములను నుండి దరిని జేర్చు
పూర్ణమానవులుగ మమ్ము పొసగజేయు పూర్ణపురుష

మనుజకోటి కంతటికిని మానవ శాంతి సుఖము నిచ్చి
జీవన శివ పథములందు జీవితమును నడుపు నటుల
అహము సత్వ దుష్టసత్వ మంతరింప నీవు దమిని
స్వర్గసీమ చేయు మిలను సర్వజనులు సంతసింప

సత్యము శివ సుందరములు సర్వ సృష్టి నిలుచు నటుల
నిత్య సత్య సుధా ప్రేమ నిర్మలముగ దెలియు నటుల
అజ్ఞానమును దొలచి యంధతమస మపహరించి
పావన మగు మార్గములను పథము జేర దారి చూపు

నీదు బిడ్డలము ప్రియులము నిర్మల మగు వేడికోలు
నీయనంత దివ్యశక్తి విజము దెలియ కరుణ జూపు
భువి దివిగ జేసి మమ్ము పూర్ణమానవులుగ దిద్దు
విజయ మంగళమును గూర్చు విశ్వజనులు మోదమంద

విషయ సూచిక



ప్రతులకు

పి. దుర్గారావు, యం.ఓ.యల్

చెరుకుపల్లి పోష్టు. (వయా) నక్రేకల్

నల్లగొండ తాలూకా నల్లగొండ జిల్లా

ఇక్కట్టులను గలుగజేసి

ఇక్కట్టులను గలుగజేసి యింక నన్ను వ్యథ నలుపకు
చక్కగను జేరదీసి సఖునివలెను బ్రోవరాద

నిన్ను జేరగోరు నాదు విన్నపముల వినవదేల?
ఎన్నొ ప్రశ్నలేసి నన్ను వెనుకజూచి జూచెదేల?
చాలు చాలు నీదుపోరు సంశయములిక నువు జేరు
త్రిప్పుజాడలెన్నొ జెప్పి తిరుగవెదల మనెదవేల?

ఎన్నొ దూర దేశములకు నేగి తిరిగివచ్చితి యిటుల?
రక్తసిక్తమాయె స్వామి నాదు పదము లొత్తుకొనగ
ఇన్ని దినములెన్నొ గంటి యింక నాదు దిగులు దీర
ప్రేమ జూపలేవేమి? ప్రియములెన్నొ దెలుపవేమి?

పూవువోలె పరిమళించి ప్రకాశించు మనెదవేల?
రెండునాళ్ళ ముచ్చటగద యెండి రాలిపోవుటగద
నలుగురు నను జూచి నవ్వి నవ్వులాట సేయుకొనక?
నన్ను జేరదీయుమింకె నాదు మనసు పల్లవింప

సన్నగ నను వేలుజేసి చిన్నచూపు జూడబోకు
నిన్ను జేరిపోవు కొరకె సన్నుతియిదె విన్నపమిదె
అలసటలను గుర్తింపబోకు నలసిపోతి నెపుడో స్వామి
మాటలయిటు బ్రొద్దుబుచ్చి మదిని చింత హెచ్చనీకు

నాదు కోర్కెలేమి లేవు నాదు ఆశ లేమి లేవు
మాటమంతి పలుకజేసి మనసు కలసి నను బ్రోయుటొకటె
సుఖము శాంతి గలుగజేసి శోకచెఱను వేరుసేయు
అంజలిదె స్వామి నీకు నాదరించు శీఘ్రముగను

చందమామ వెన్నెలవలె!

చందమామ వెన్నెలవలె చయ్యన నను బ్రోవరాద
మినుకు మినుకు తారలవలె మిలమిల మెఱసెద వదేల,

నీదు విందు నెమ్మొగమును నిర్మలముగ జూడదలచి
తెల్లనైన వలువదాల్చి యల్లన నిట వేచియుంటి
శుక్ల విశాఖ పూర్ణబింబ తారజ్యోతి జూపవు గద
విరియ చంద్రు హీనకాంతి విరియు రేఖలేల స్వామి

నీదు దివ్యకాంతి జూడ నిక్కముగను తపనజేసి
నవ్య నృత్య కర్త్రి యగు ధన్యకేకి వలెను నుంటి
జల సమృద్ధ శ్యామ నీలి జలదపటలి జూపవు గద
జల విహీన ధవళ కాంతి సరళ మేఘమేల స్వామి,

నీదు చిత్ర సత్యములను నిత్యము నిల స్మరణజేసి
శ్వేతవర్ణ కాంతులీను శ్రీ పద్మమువలెను నుంటి
స్వర్ణారుణ దీప్త లాంఛను సప్తరథుని జూపవు గద
శుభ్ర ధవళ చంద్రబింబ సొబగులేల స్వామి నాకు,

కోటి మదనతేజ నీదు గుణములు దిటు స్మరణజేసి
గోకులమున రాధవోలె క్రుంగి యెదురు జూచుచుంటి
మోహన మగు దివ్య మధుర మురళి పాట పాడ వేమి,
వరగ విమున సుఖము లొసగు పల్లెపాట లేల స్వామి,

ఒకటి యడుగ లోకనాథ యొకటి యిత్తువేల నాకు,
మర్త్యతలచి గమ్యములను మాయ లెన్నొ జేతువేల,
విన్న పిదె నీదు చరణ నిత్య భక్తి వదలజాల
నీదు మనసు కలుగు వరకు నిన్నె మదిని దలచుచుందు

చంద్రకాంతు లెందుకని?

చంద్రకాంతు లెందుకూ—ప్రసన్న భాష లెందుకూ?
ప్రభువియోగ తాపమునఁ బరితపించు నా మదికి?

రాజహంస విహసంబాడు రగుల హసన నేడుమను
సతినగు నను విడచి చనియె వల దూరపు దేశముల
అతనికొఱకు ఆకలువిడి యాతనను బాయ లేక
మధుర భాషలెందుకూ—మందహాస మెందుకూ?

నాటినుండి నేటివఱకు నా మనసున శాంతిలేదు
నిదురలేదు నీడలేదు చెదరు కురుల కడ్డులేదు
మలిన వస్త్రములు ధరించి మట్టిభూమిని పడుకొని నాకు
మదనగీత మెందుకూ—ఈ మధు వసంత మెందుకూ?

ప్రళయమయ్యె నాడు హృదిని పెల్లుబుకగు సంతాపవీచి
పతివిడనాడ కొత్త—క్షణము బ్రదుకలేను నిజము వలదు
అటువోటు నలజెగోరు బార్దనము సడు మదికి
శాంతిగీత మెందుకూ—ప్రసాదనాద మెందుకూ?

మనసు చెదరి మాటరాక మౌనముద్ర దాల్చి నేను
గాలికెగురు ధూళివలెను తూలిపోరి పడుచుపుంట
ఆశలన్ని మాసి దీపమారిపోవు వేళలో
ప్రేమగీత మెందుకూ—ఈ—ప్రియ విలాప మెందుకూ?

హంసదెలుపు నాత్మవిభుకు సలదు నాడు వలపుకోట
ప్రభువు వచ్చువఱకు నేను బ్రదుకనేమొ పుడమిపైని
'నీ కొఱకయి యెదురుజూచి నిరతము మది బరితపించి
అసువు'లిడిచె ననుచు జెపుమ యతని శాంతినొందు మనుమ

ఇంతియేన నా వినతులు ?

ఇంతియేన నావినతులు? అంతియేన నీ మౌనము?
ఇదియువింతె, అదియునంతె, యెన్నటికిది యంతమగునో,

చింతలన్నియొదిలి నీదు చింతలందు మునిగిపోతి,
పగలువెనుక రాత్రి జరుగు వరగ రాత్రివెనుక పగలు,
ఇటుల గడచిపోవుచుండె నెన్నొ వర్షములు గడచెను
చింతమాన నెందుచేత? వంతమాన్ప వెందుచేత?

పగలు రాత్రి యొక్కరీతిఁ జరగ దలతునేల యిటుల?
రాత్రి పగలు నీదు చింత రతిమునుగుట వలననేమొ?
పగలురాత్రి యిటులగడువ వరగమిగుల నమయమెపుడు?
నీదుశక్తిఁ బ్రొద్దుగ్రుంకు నీదుశక్తిఁ దెల్లవారు

నాకునదెపు డుదయమొందు? పద్మమెపుడు వికసమొందు?
చందమామ నిండువెరలు జగతినిండ నెసమయమొ?
అన్ని మఱచిపోతి స్వామి అంత చిత్రతమమిమాయ
నన్ను నేనె మఱచిపోతి నిన్ను గోరి నాటులయితిని

క్రుక్కిపోయె దేహమంత మూర్ఛమాయె నాదుమనసు
నిన్నుగొందు వేదనంత నిన్నువేడు దెప్పుకొంటి
ఏలనింక రానరావు? ఇంకనేల యుండువెనుక?
నాతునమున నీకనేమి వలపుగలదొ తెలుపరాద?

మనకు మూరువారలనుచు మతిని భ్రమలు గలవాయేమొ
వానమూర్తి నరతునంచు భ్రాంతినీకు గలిగెనేమొ
భజనలు సేయుదాను నీవిటు మది దలపదగున?
ఇంక దూర మెచ్చితగద యింక నిన్ను వేడెదనుమ।

విజయ

కంటశోక మిందుకనే!

కంటశోక మిందుకనే కలవరించు టిందుకనే
పతిగ నిలకు మాలవేసి సతిగ మారినందుకే

కుముద చంద్రకాంతి కోలుపు కుమిలి కలవరించినటుల
విభుని జేరి పరవశింప విరహమొందు చుంటినిగా
రూపుజూపు టెందుకిటులో? రూపమొందు టెందుకిటులో?
మూర్ఛనంది దెసవిడిప్ప మునిగిదేలు టిందుకే

నీటిలేని కొలనులోని నీరసమగు మీనమటుల
ప్రభు వియోగ తాపమునను పరితపించు చుంటినిగా
తాళిగట్టు టెందుకిటుల తరలిపోవు టెందుకిటుల
ఏలమీటి శోకగ్నిని ఏడిపాడు టిందులకే

మధువసంత మానసమందు మావిపూలు అవిరినటుల
ప్రభు సమైక్యవాంఛగూడి పరితపించుచుంటినిగా
సప్తపదులు వేసి నేడు సరసమంత టెందుకిటులో?
మలిన వస్త్రములను దాల్చి మదిరుదించు టిందులకే

పృథివి మేఘ జలలకొలుకు బీటవారి నటుల నేను
ప్రభుని హృదిని మోముజేర్చ పరవశమగు చుంటినిగా
కరగ్రహణముజేసి నన్ను కరుణజూడ దెందుకిటులో?
దీనముగను దిశలజూచి దిగులుజెందు టిందులకే

తలచి తలచి లోకమంత తర్కనెత్తి నన్ను జూచి
నిను పతిగ స్వీకరించి సిరులనేమి పొందెననుచు
వారి పలుకు సహించలేని పరుని విన్నవలచి నిటుల
నిలవు కాదు దివ్యపురుష శ్రీపతివని యుజాత్వవలపు

కాగలదెదొ కాకపోదు !

కాగలదెదొ కాకపోదు రాగలదెదొ రాకపోదు
ఇంత చింతమేలస్వామి యిలనువేల్పు నీవెకాదె

ఇన్ని దుఃఖమని దలచుచు జడభరతుని రూపుగాల్చ
నే గలనని యనుచు నాతొ నిలిచినీర మాదెదవిక
దాపుకొచ్చి మోకరిల్లి దయను బ్రోవమని యడుగగ
చేయిద్రిప్పి మోముద్రిప్పి చరచర యెటొ వెడలెదు గద

లోకకర్మ జలధియందు ఏకలుడనయి నే తపింప
'తరణి యిదిగొ' 'దరులు యివిగొ' 'దరినిజేర్తు' నని బలికెదు
విజమిదికద యనిదలంచి నీ కొఱకయి కదము జాప
'ఇటు లెరమ్మ' 'రమ్మ'టంచు నిష్ఠ జారిపోయెదవెటొ

'స్థిరము మాయ' యనుచునేను పూర్ణచింత నందియుంటి
'భయములేదు 'లే' దటంచు భద్రముగను బలికెదవిటు
'పరికద' యనిదలచి నీదు సారస పదముల ధరింప
పాదకలితు యొందుశ్ఫ్రదిని పదము లెపుడొ మాయమగును

దారితప్పి జాలమలచి దైన్యమునను నే కృశింప
పథికునిగను కలిసి నన్ను 'పథము జేర్తు'నని బలికెదు
కొంత దూరమేగి నాతొ 'చంతమాను' మనుచు బలికి
వెడలిపోవ తిరిగి మరల వెనుకటి దారులకొవత్తు

మాంసికగొ విప్పుచుంటి మదిని ప్రేమ వెల్లువవగ
స్వీకరింపు లేదయింక చింపి తునిచి ధూళిగలుపు
అంతెకాని యింతులేవి యలసటలను జేయబోకు
చేతులెత్తి మ్రొక్కుచుంటి చేరదీసి దీవెనిమ్మ

బంధములను విడగజేయుం

బంధములను విడగజేయు బాంధవుడని దలచితి నిను
బంధములను చిక్కి నిదె భవమునందు బందినయితి

రాత్రిపవలు గడచిపోవు రయమున నిల దినములన్ని
కాలగమన మె... ...టల గడచిపోవు శాంతిలేక
నేనుగూడ ...సుంటి విరహధులగు దినములవలె
శోక మొలుకుచుంటి కంటి చుక్క లొక్కటొకటి రాల

కడలి అలల తరగలేల, కడలు క్షణము శాంతిలేక
రుదనసేయునేల నిటుల, వేదనలతో నెవరికొఱకు,
అటులయుంటి నేనుగూడ ఆర్తమున ఘోషవలెను
అల...ంటి బొబ్బలెట్టి 'హా' యని కరుణింపవుగద

నింగితారలేల మెఱయు, విరిచి రాత్రులందు రోజు
మాసిపోవవేల చేరి మ...ని శాంతి నొంది పొంది
శూన్యమందు నటులయుంటి చుక్కలవలె చోద్యముగను
నీదు దారి జూచుచుంటి నిలిచిదారి దీపమువలె

కంటినీటి జాలలివిగొ కడలి గలియ నేగుచుండె
అలరిసపెను యా అరుపులు విని యడవి మృగములన్ని బెదరె
శోకయుక్తనైతి నిదిగొ చూడు ప్రేత రూపనైతి
చింత నిన్ను గూడ కట్టు చిత్రమువలె నేనయితిని

నా విషాదగాథ ముగిసి నవ్యజీవ మెపుడు గలుగు,
జగతి బంధనములనుండి జరిగిపోవు టెపుడు జరుగు,
ప్రియబాంధవ పిలుచుచుండ ప్రేమభావ రావవేగ
ఒక్కసారి పిలుపు వినుము అంతనెపుడు నిలువస్వామి

అఱచి యఱచి పలుకలేను !

అఱచి యఱచి పలుకలేను, పిలిచి పిలిచి నోరు నొచ్చె,
మనసులోని మాట నీకు మర్మముగను తెలిపెదనిక,

అటుపోటు అలలవోలె ఆత్మవిధుర, యాసి బిలిచి
నా మాటలు వినగరావా, వినియుగూడ మఱచగలవా,
అందుకేను మౌనముగను సుందరముగ తెలియజేతు
జలజపత్ర హిమబిందువు జారికాలను కదలునటుల,

వినుతగాను గాలివలెను ఫెళఫెళమని పిలిచితిగద,
దరికిరావా నాయఅపులు దయగలుగదు వినియుగూడ
మూగవోలె బలుకులేక మూగసైగ జేసెదనిక
ఉదయపవన వీచికలో ఊగి సుమము విరియునటుల,

భూమికంప మొందినటుల భూమి బ్రద్దలైనయటుల
పెదవులదర గుండెలవియ పెద్దకేక వేసితిగద,
మాటమంతిలేని నీకు మధురముగను తెలియజేతు
మధువసంత వాటియందు మధుకరములు పాడినటుల,

అగ్నిపర్వతములు పగిలి యాకసమును దాకినటుల
వేదనతో నీకై అఱచి రోదనముల దెలిపితిగద,
నీదు మనసు కరుగదాయె నిర్మలముగ నిలిచెదనిక
మౌని లోకరీతి నొడలి మౌనముద్ర దాల్చినటుల,

నరసభక్తి భావకుడను విజనమేల స్వామి నాకొ
ఎదయె నాక్కు సుదినమందు నేకమగుదు నిన్ను బొంది
నీ సువర్ణ జ్యోతియందు నేను లీనమగుట దినము
అదియె మున వేమనియెదు, అలుకభావ మేటికగునా,

[illegible]

తరలిపోకుము నన్ను బాసి

తరలిపోకు నన్ను బాసి తాళలేనురా దొరా జూడు
మఱచిపోకు నన్నువదలి మధురఫలము రుచులజూడు

భజనచేయ చేతగాదు, భక్తిపాట గీతలేదు
పాటపాడి యాటయాడి పలవరింప చేయలేను
మోమునెత్తి యెటుల నీకు ముద్దుమాట పలుకగలను
నీదునామముల దలచుచు నీలితెరల చాటునుంటి

పూవులెన్నొ దెచ్చి నిన్ను పూజసేయ సిగ్గలగును
మాలమెడనువేయ నాదు మదిని యేదొ వెఱపుగలుగును
మోమునెత్తి యెటులనీకు ముద్దుమాట పలుకగలను?
నీ యెదుటను నిలువజాల నీదుచాటు నుండదలతు

మనసులోని భావములను మదిట కలచనటుల నీకు
పాటలందు పదములందు పలుక నాకు దెలివిలేదు
నామనసును దెలిసినీవు నన్ను కలియవత్తువనుచు
ఓర్మి నాసపడుచునుంటి విధపయేమి జరుగునోకద,

నీదుపేరు నోటబలికి నిన్నుబిలువ నొప్పదు మది
సిగ్గుతెరలు నా మనసున సిరినవ్వుల నొలకజేయు
నీవురాగ నేమిజరుగు? నిన్ను బలుకరింప గలన?
మాటరాని పెదవివిప్పి మదినిమాట దెలుపగలన?

ఇటులనేను బలుకలేను ఎదురునిలిచి ప్రభునితోడ
స్వామివచ్చి 'యేమని' నను బలుకరింప నిటులజేతు
పలుకుపాటలేక స్వామిపదములపయి వ్రాలెదబిరి
కంటనీరు తొణుకుచుండ కనులుమూసి మోమెత్తుదు

శూన్యమైన నా హృదయము

శూన్యమైన నా హృదయము సుధలు రేపి కలయవేల,
పాడుబడిన కొంపలోని యలం నేల కదిపెద విటు,

అంకురాలు చిగురమువలె నాకలవిచ్చి నేత్రతించి
మోడువలెను నా విలిచిన మోదశూన్య జీవితమున
మరల చిగురుటాకు తోడ మమతల మురిపాలు జేసి
నవ వసంత రాగములను నా మది పులకింపవేల,

చీకటివలె నా హృదయము చిమ్మ చీకటులను క్రమ్మ
చీకటందు చీకటి యయి చింతజేయు నాదుమదికి
మరల చంద్రరేఖ జూపి మనసు తలపు మూర్తివేల,
వెన్నెలలతో నా మనసును వన్నెలేల చిలికెద విటు,

ప్రేమహృధార యింకిపోయి స్నిగ్ధకాంతి తగ్గిపోయి
దీప్తినుడుగు ప్రమిదలోని దీపకళిక వలెను నుంటి
ప్రేమహృధార లందజేసి స్నిగ్ధకాంతి పులక లిచ్చి
రాగములను మోదములను రంజనముల దేల్చవేల,

అంతులేని మార్గమందు నాకలేని పథికుడనయి
నీదు నామమును స్మరించి నిర్మలముగ పోవుచుంట
తీరములను గడుగజేసి దీపములను సృజనజేసి
తీయని సుఖములను నిల్పి దీప్తినేల నిల్పెదవు,

నీదు జ్యోతి గలిసిపోవ నిధులు నాకు లేవ, స్వామి
బంధనముల విడగజేయు దారి గలుగునేమొ నీకు,
హర్ష మోదములను చిలికి యాశలేల జూపెద విటు,
విస్మృతేర దారిజూపు నీకయి క్రమమెంది తిటుల,

పతివి నీవు సతిని నేను

పతివినీవు సతిని నేను పగయదేల నీకు నాకు?
కలిసిమాట లాడరాద, నిలిచి పలుకు పలకరాద?

యుగయుగముల ప్రణయము ప్రభు! యుగయుగముల బంధనమిది?
ఇదిగో! సూత్ర మీ మురులును నిది యఖిలము నీకు దెలియు
ఏలయిటుల దూరముగను తొలగి తొలగి తిరిగెద విటు?
ఒంటరిగను నొసలి నన్ను నోరచూపు జూడదగున?

ఈ విరహ మదెన్నినాళ్ళు? ఇట్టి శోకమెన్ని నాళ్ళు?
మింటిచుక్క లెన్నొ గాదు కంటిచుక్కలన్ని రాలె
పక్షివోలె యెగురుచుంటి, పరుగులెత్తు మృగము వోలె
చేపవలెను స్థిరములేక చిక్కియుంటి నాదు ప్రభుకు.

అబలవలెను నలుగుచుంటి నాత్రి నన్ను బ్రోవమంచు
దాసివలెను నిలుచుచుంటి దాస్యవృత్తి జేతుననుచు
ప్రేయసివలె నిలుచుచుంటి ప్రియము జేయ రమ్మనుచును
భార్యవలెను ప్రక్కనుండి పరిచర్యలు జేతుననుచు.

రావదేల యొక్కసారి, నీవదేల నన్ను కలిసి
కంటినీకు గుడిని నన్ను దనికరించు కోర్కెలేద?
ఇటుల నన్ను వ్యధనుబరుప యిష్టమైన కార్యమేమొ
విరహబాధ సలగజేయ వేడుకైన చర్యయేమొ.

సుఖమునకగు వెల్లులెత్తి చోద్యముగను వేలుపడితి.
నీదు మర్మమును దెలిసితి నిజపథమును దెలిసికొంటి
మదిని వెతలు తీర్పు వినుము! హృదిని వెతలు ఘోష వినుము
ప్రళయమైన నాదు మదిని ప్రతిబింబము జూచు కొనుము.

భవసముద్ర మీదలేను!

భవసముద్ర మీదలేను భవబంధ మొదలలేను
భవములోని పాశము నను బట్టియిటుల బందిచేసె

మనిషి నడచు బాటయందు మర్మముగను బయనమైతి
అడుగడుగున దుఃఖపీడ లరుగుదెంచి చుట్టివేయు
సుఖము దూరముగను నిల్చి సున్నితముగ సైగచేయు
దరికిచేర దూరమేగి జరిగి నన్ను చింతబెఱచు

నడుమచేయు యాత్రయందు నడచినడచి వెనుకబడితి
అలవిగాని యాతనలతో యాత్ర ముగియదెందుచేత?
గుడులు గోపురములు అవిగో గోచరించి మురియజేయు
అంతలోనె చిత్రరీతి నగుపడకేటో మాయమగును

తీవి నడచు మార్గమందు చీకటిపడువంతకు బోతి
వెలుగుకిరణ మందుకొనగ విసుగులేక పయనమైతి
శాంత పర్ణ కుటి యది యదె చల్లగ మదిగోచరించు
నడచుచున్నకొలది జరిగి నను దూరము చేయుచుండు!

నీటిలోని చేపవలెను నిలువక నెట యీదులాడి
చేతులవిసెగాని దరికి చేరలేక విఫలునైతి
ఆవలిదరి యగపడునదె ఆత్మవిభుడు గనపడునదె
దరికి చేరుచున్నకొలది దరులు జరిగి దూరమగును

ఇటుల యాత లెందుకేల? యీ ప్రయాణ లెందుకిటుల?
నరుడు బొందు బాధలవిల నరుడు భ్రమయుచెందు కిటుల?
నరుని బిచ్చివానిచేసి నటుడు నవ్వులేల స్వామి?
ఈ లీల లంతుమాపి నిలయమొసగి కరుణగావు!

రాత్రి వేళ ప్రొద్దు పోయెను

రాత్రివేళ ప్రొద్దుపోయె [illegible] యింక స్వామీ?
ఇటుల [illegible] పీడుగారు, పాడినారు,

సంధ్య వెలుగు [illegible] నగము
మాటుమణగె [illegible] దలన [illegible]
దీపముంచి [illegible] వెలెను జూచుచుంటి?
నీద వెలెను [illegible] హృదయము [illegible] కొనవా?

రాత్రియం [illegible] ఓసి [illegible] మధ్య
తెల్లనైన [illegible]
పచ్చనైన [illegible] తో [illegible] పూలల
కలిసి మెలిసి [illegible] సాగె గంగ యమున ధారలవలె

నల్లనై [illegible] తెల్ల [illegible] పోము జూచి
జలజపత్ర [illegible] చను దెంచెను భ్రమరము లల
అధరము [illegible] మధుర [illegible] గనుగాని
భయము [illegible] బాధ నీకదేమి తెలియు?

తెల్ల [illegible] పోవ [illegible] నిదుర [illegible]
నీలి [illegible] నిర్మలము [illegible] నేల పైని
నల్ల [illegible] నెమలి వచ్చి
కలువ [illegible] కదుపు సాగె నేమి చెలుదు?

ఇటు [illegible] మనసు వ్యధను చేయు కింకమీద?
నల్లనైన [illegible] నివ్వెదనని దలతు వేమొ?
నవ్వను [illegible] జూచి నాదు భాగ్యమని దలిచెద?
[illegible] స్వామి? [illegible] వెలుగు [illegible],

జ్యోతి నేల విడిచితివిటు?

జ్యోతి నేల విడిచితి విటు, జ్వాల నేల విడిచితి వటు,
సుంత వెలుగఁలేని నీకు యింత గర్వమెందులకిక,

నాడు ప్రభుని శుద్ధబ్రహ్మ నవ్యతేజ మొలికితివిగ
ఇపుడు గలవు నారిపోవు నల్పదీపకళిక వోలె
నాడు సుప్తి యమరసుఖము నేడు దుఃఖ యనుభవములు
ఇంకనైన విశ్వవిభుని వంతలేక భజనసేయు,

ఒనర నాడు వేదమందు ఓంకారము వలె వెలిగితి
పల్లెప్రజలు పాడు మోటు పదమువోలె నేడుగలవు,
నాటి నిత్యసుఖముతోడ నేటి యల్పసుఖము గనుము
కంటినీరు గార్చుటేల, కమలనాథు నాశ్రయింపు,

నాడు ఋషులు ప్రభుని దలచు తపోవనము నందు గలవు
అరయ నేడు పామరజన యశ్లీలము వలెనుగలవు
శుచి మలినపు తారతమ్య చోద్యము లిక తెలిసెనుగద,
అహము నిన్ను నింతజేసె నహంకారమును హరిభజింపు

సుఖములవలె నాశరహిత శుభునిపదము లొదిలితివిటు
సుఖము దొరకదాయె నీకు దుఃఖములలొ తగులుకొంటి
సుఖము దుఃఖ పాప పుణ్య సుడులనుండి దరికిరాక
వలనుబడిన చేపవోలె వగచి యెగిరిపడుదువేల,

అహము విరిచి నమ్రతలను నాత్మబోధనలను వినుచు
జగతి సుఖపు టాశలేక జాగ్రుతివయి నడిచిపొమ్ము,
మంచిపనుల నాచరించు మధురవ్రతము స్వీకరింపు,
సర్వలయుడు దయగొని నిను సర్వమందుఁ గలిపివేయు,

పూవువోలె నవ్వరాద!

పూవువోలె నవ్వ రాద పులకరించి పోవరాద
చిగురువోలె [illegible] చింతలన్ని బాపరాద

పూవుల చిగురులను తెచ్చి పూజలెన్నొ జేసితి నిను
ఎన్ని ఎన్నొ విరచి తెచ్చి రేయిబవలు కొలిచితి నిను
పెదవి కదిపి నాదు మదిని సన్నిధులను జిలుకవేల?
నవ్వు నవ్వి నడుమ [illegible] పువ్వుల విరి జిమ్మవేల?

పగటి కలువపుష్పవోలె [illegible] మేల? [illegible]వేల?
నేలజూచు ఘనసువోలె నేలజూపు లేలస్వామి?
నవ్వు నవ్వి [illegible] సమూలు జిలుకరాద
నవరంగు [illegible] వసంత మీరరాద?

తిరుగు సంధ్య రేఖలవలె ఉల్లసితస్మిత మనకళేల
[illegible] తారకలవలె వెలుగరాద
[illegible] మాలమువలె మురిసిపోదు
నీదు [illegible] సొగసు [illegible] వింతకనుల దోయిలింగు

[illegible] ప్రియవచనము లాడరాద?
[illegible] ధారవోలె పరిహాసితము లాడరాద?
నవ్వుటప్పు డూనె నీదు సన్నకాంతి సొబగు జూపు
దివ్య చక్షువులతొ నిన్ను దీప్తిమీర దోచుకొందు

చుక్కవోలెను దూరముగను సొక్కియేల తిరిగెదవటు
తెరచాపెనుక జట్టుమాదు [illegible] గొల్లభామ రీతి
నాట్యవేదికెక్కి భరతనాట్యరీతి జూపరాద?
ముసుగులేల? తెరలవేల? ముచ్చటలను దీర్చరాద?

వినయ వాక్యము

పదునెనిమిది వర్షముల క్రిందటి విషయము. కీ, శే. పగిడిమర్తి రామకృష్ణయ్యపంతులుగారు తెలంగాణమునందలి నల్లగొండజిల్లా నక్రేకల్ సమీపమునగల చెరుకుపల్లి నివాసులు, ఆగ్రామ పురోహితులు, కారణాంతరములచే వారు విజయవాడయందుగల బ్రాహ్మణవీధిలో నివసించుచు, పౌరోహిత్యవృత్తిచే జీవించిరి,

శ్రీ రామకృష్ణయ్యపంతులుగారు పండితులుగాని, కవులుగానికారు కాని భారత భాగవత రామాయణాది బహు గ్రంథములందలి పద్యములు కీర్తనలు వారికి కంఠస్థములు, రామదాసు, కబీరుదాసు మున్నగు భక్తవరుల గీతములను వారు శ్రావ్యముగా పాడుకొనుచుండెడివారు. త్రిం పాటలు, కూచిపూడివారి యక్షగాన కీర్తనలు వారికి నిత్యపారాయణములు, పరమేశ్వరుని మనసార నమ్మిన భక్తులు.

అనాథుడనైన నన్ను పుత్ర ప్రేమతో వారు పెంచి పెద్దచేసిరి. వృద్ధాప్యపు చివరిదశలో వారువ్యాధిగ్రస్తులైరి. వారిస్వగ్రామమైన చెఱుకుపల్లికి వారిని తీసికొనిపోయి నేను సేవ చేయవలసివచ్చినది. ఆసమయమందు వారు భగవంతుని గూర్చి అనేకములైన కలవరింతలు పలవరింతలు గానించెడివారు. వారి స్వగతములనుండి వెలువడినవే యీ భక్తిగేయములు. స్మృతిహీనమైన యాదశలో వారు గానించిన మధురప్రలాపములను, సుగంధవచనములను, పూవులుగా యేరి మాలగా గ్రుచ్చితిని వారి స్మృతి చిహ్నముగా నేటికి పుస్తకరూపమున ప్రకటించితిని,

ఇందలి గేయములు మధురభక్తితోగూడి రాగయుక్తములై పాడుకొనుటకు వీలుగా నున్నవని భావింతును. ఈవిధమైన నాయత్నము రసజ్ఞులకు యేమాత్రము భక్తిభావము రసానందము గలిగించినను నాకృషి ధన్యమైనదిగా భావించుకొందును,

విధేయుడు,

ప్రచురణ కర్త.

[illegible] ప్రి[illegible] [illegible]?

[illegible] ప్రి[illegible] [illegible]
వి[illegible] చేయు[illegible] [illegible] గదచెని

[illegible]
[illegible] [illegible] నొంచె [illegible] సగివుల
[illegible] నొం[illegible] [illegible]
[illegible]

సరిగ సాగ [illegible] కొం[illegible]
అలలతోట [illegible] వేసి [illegible] [illegible]
నా [illegible] [illegible] [illegible]
నాదు [illegible] గను [illegible]?

[illegible] కోర్కె [illegible] కొనును?
[illegible] [illegible] తీరనుచు
ఏయు [illegible] [illegible] [illegible]
నాడుకోర్కె [illegible] [illegible]

కలలనేల [illegible] [illegible] చేపెవిటు?
[illegible] సుసి [illegible] వేటుల యిటుల
[illegible] [illegible] వీడుటుంటి
కనులు [illegible] [illegible] దాచులావ!

ప్రియసఖివగు నన్ను నిటుల ప్రేతముపరె తేయదగున
వేల పక్షముల విటు నను వేధపేయబోటు కలది
అరిగి[illegible] [illegible] [illegible] రూపు మారిపోతి
విరహమనగ విట్టిద ప్రభు! [illegible] మింతనైన

కలకాలము నుండి ఋషులు

కలకాలమునుండి ఋషులు కనగలేని నీదురూపు,
అల్పబుద్ధినైన నేను నలసి యెటుల జూతు స్వామి,

వసుధయంత గానబడెడు వస్తుజాల మంతగూడ
అణువుల సమ్మేళనమట, యణువులు పరమాణువులట,
పరమమైన యణువునందు వదవిదీర్చియుందు వంట
అణువుజూడ జాలను పరమణువు నెటుల గనుగొనెదను,

సకలమునంటు గిరులపైని నదులపుణ్య సలిలమందు
నల్లరాతి శిలలయందు పాలరాతి ప్రతిమలయందు
నీ విరూప విమలఛాయ నిర్మలముగ నిలుచునంట
కోరియల్లు కదలలేను కొండకోన లెటుల జోదు,

కానిపించు వ్యోమమందు గానబడెడు ఇనుడుగాక
కోటిసూర్య కాంతిగూడి కోటిసూర్యులుందు రంట
కోటిసూర్య మహసుల మణి కోరి దీప్తి నిత్తువంట
దీపమునికె జూడజాల, దివ్యమహసు లెటులజూతు,

భక్తి విరిపి సత్యమందు రక్తిరెందు యోగులందు
యజ్ఞయాగ తపములందు యాజ్ఞికజన ధ్యానమందు
తపములందు జ్ఞానులందు తత్త్వమందు నుండువంట
యజ్ఞయాగ తపసు లేవట, అయ్యో, అయ్యో, యెచటనేను,

అల్పులందు నల్పరప్రభు, ఘనులయందు ఘనుడనేను,
మనసునిల్పి వినుమజేయ మర్మమెఱుగ యుక్తిలేదు,
దివిభువిని నిండియున్న దివ్యప్రభల వెదుకజాల
పక్షపాత దృష్టిబాపి భవబంధము దొలగజేయి,

[illegible] నీ తలపులు

[illegible] నిజముగాదు [illegible]
[illegible] నిజమును తెలియగ [illegible]

[illegible] పులతో [illegible]
[illegible] కాంతిలోందు [illegible]
[illegible] నీ తలపు [illegible]
[illegible] మనసు [illegible]

[illegible]
[illegible]
[illegible]
[illegible] యెత్తు [illegible]

[illegible]
[illegible]
[illegible] కొంతగ [illegible]
[illegible]

[illegible] నే [illegible]
[illegible] సంలనమున దలతు [illegible]
[illegible] వాది లేదు [illegible]
[illegible] నిటులంటివి

[illegible] గూడ [illegible] నగుచుంటి
[illegible]
[illegible] ముల [illegible]
[illegible] అందుకొనుచు [illegible]

ఎంతదూర మీ పయనము ?

ఎంతదూర మీపయనము, ఎంతకాల మీ ప్రణయము,
చెంగి హర్ష శోకములతో అలరించెడు ఎన్నినాళ్లు,

పూవుపూచి రేకవిరిసి పులకరించు నాదుమదిని
తావిరూపు నన్ను జేరి తనువు పరిమళించు వేళ,
క్షణము నిలిచి తనువు కరిపి కలగి వేగ జనెదవేల,
తాపమునను వాడిరాలి తనువు ధూళి గలుపుచుండు.

నింగిపైని మేఘమువలె నిలిచి తిరుగు నా ప్రియతమున
హృదయవీధి మెరుపు మెరసి సదయహృదయ దరహాసవిల
తనువు తెలిపి జూచునంతకే తనుమరుగయి దాగెదవేటా
కంటినీటి శోకములను కరిగి భూమి తడుపుచుండు

సుందరమౌ రూపుదాల్చి నేను పులకరించి జూచునంతకే
నీలమేఘ శ్యామలవయి నింగి నాట్యమాడెదుగద
చాపుతేరి సేదదీర్చి దయనుతలవ వెందుకేల,
మూర్తమంత వలపుతోని సుగంధివ్రతమై వెందుకనే,

వనముదాటి గిరులదాటి శూన్యమునకు పోవు నాదు
ప్రియరూపు దాల్చినన్ను ప్రీతివెందుకేల స్వామి,
దారికాచి ఎదురునిలిచి దయనుతలప వెందులకిటు,
ఎందుకిటుల ఎంతదూర మీ పయనము నేను నీవు,

తప్పు నేను తెలిసికొంటి తగువుకేది నీకు నాకు
నీవు నేను నేను నేను అనుకొనుటయె నాదు తప్పు
అగ్గుచుండు మనసు నిన్ను నారయుట జూడదగున,
పలయించుచున్న నిన్ను కంటితోడ జూడదగున,
చేతులెత్తి మ్రొక్కుచుంటి, స్వీకరింపు శరములతో,

కంటిశోక ధారలేల!

కంటిశోక ధారలేల? కరుణామయుని ధ్యానమేల?
నేడుగాక రేపు రమ్ము పరసించుచేల ప్రభుని?

యుగయుగముల బంధనమిది జగమునకు ప్రభు దేవ దలచు
ఆలిపి మనసు మనసు గట్టి బంధమనేల జేయుము రాదా?
ఏల నలిగి నీవు బడితివో? బట్టి పెరిగిను దెలిసికొనవు
కంటి నీరు నొలుక కరుణ గలుగు నసు నీ జెందదు భ్రమ

ఏమి తప్పు జేసినావో, యెటుల నీవు దిరిగినావో
అందు కటుల మోము త్రిప్పి యింతక జెందె నీదు పితుడు
తప్పు దిద్దు కొనక నీవు తగువు జేయదగునె యిటుల?
తప్పు దిద్దుకొనుము ముందు తదుపరి హృదయశోక మొలుకు

ఎవరికి నీవు లిలను గలవు, ఎంతమంది జనులు లేరు?
వారలెల్ల ప్రియ సఖులై స్వామివారి భక్త హర్త
వారలెల్ల నీవలె లిహీ పగలు జెంత జూడలేవ?
ఎందుకింత యిరకములు? ఏకే సతివ ప్రభువు నీవు?

కంటిధారలొలుక మాను కరుణ గలుగు ప్రభుకు నిజము
నిశ్చలమగు భక్తి తోడ నిలుపు మనసు ప్రభుని దలచి
వేదనలను శోకములను పలపించుటలన్ని మాను
నిర్మలమగు కొలనులోని నీరజమువలె కాంతి తోచును

మలిన భ్రమలను విడుము, మాధురిమల తొలకరింప
బొట్టు దిద్దుకొనుము నుదుట చెట్టువోలె పచ్చ నగుము
ఈ విరాగ పరిహాసముతో విటుల ప్రభుని చేరలేవు
కామమును త్యజించి విలుపు కంటిముందు నిలుచు విభుడు

ఒక్క శపథ మూనితి విదె

ఒక్క శపథ మూనితి విదె ఒక్క వ్రతము పట్టితినిదె
నిన్ను జూచు నంతవఱకు క్షణము శాంతి నొందననుచు

అలలవోలె హోరులెత్తి అహరహము నినుదలచుచు
శీతకాల మేఘమువలె శీఘ్రముగను బరువులెత్తి
ఆ దిశలను నీదిశలను అంతట నిను వెదకుచుంటి
నీ కొఱకయి యీ యిడుమలు నీ కొఱకయి యీ సొగయుట

ఆపరకను ఈ పరకను అరనిముసము శాంతిలేక
విదినిరామములను వెఱచి నిసువులేక చింతనంతొ
పిచ్చుకెటుల గూడుకొఱకు ప్రిదిలి బాధనొందినటుల
నేనుగూడ నటువలె ప్రభు। నీకొఱకయి కుందుచుంటి

దూరదూర సీమలందు దుర్గమమగు కొండలందు
మధువనముల పుష్పములలొ మధువునంత ప్రోవుజేసి
తేనెటీగ యెటులగూడు తెచ్చుతేనె శాంతిలేక
అటువలె ప్రభు నీకొఱకయి అహరహము దిరుగుచుంటి

వేగుచుక్క పొడవగానె వేగలేచి వినుతిసేతు
మేలుకొలుపు పాటపాడి మిగుల నీదు భజనసేతు
స్నాన సంధ్య జపముచేత సావిత్రి స్తవముచేత
దినమునంత నీదుస్మరణ దీనుడనయి సేయుచుందు

సజ్జనులతొ స్నేహమాయె సాధువులతొ సంగమాయె
నిదురవోవు నంతవఱకు నీ గుఱించి తలచుటాయె
చేసితి శపథము నిన్ను జేరువఱకు నాగననుచు
నా శపథము నెగ్గజేయి నాకు శాంతి గలుగజేయి।

తీపి మాటలేల స్వామి?

తీపి మాటలేల స్వామి తీయనైన హృదయమేల,
వాంఛ దీర్చుకొంత నీటి వాక్యములను బలుక నేల,

నవ్వుముఖుడు వెపడు నీవు నవ్వుమోము వెలుగు టెంద
క్రీగంటను జూచి నన్ను క్రీడకు నుసి గొలిపెదవు
పరవశించి పులకరించి పరుగున నిటు తరలి రాగ
చక్కబోతె దూరముగను చూపు కంద వెందుబోదు,

అల విరిసిన సుమము నిచ్చి యతి విశయపు వలపు దెలుప
అభయ హస్త ముద జూపి యటులె జరుగునని బలికెదు
ఏది నీదు మాట నిజము; యెటుల నమ్మియూరకుందు,
మాట నిలుపుకొనవి నీదు పెంచి తనకు దేల జెపుమా,

మురళి మోగి నాదు మదిని మూర్చలేల దేపెదవిటు,
రాగ గీతి పాడి నాదు మతిని యేల తెంచెద విటు
రాసలీల్గ నిన్ను వేడ జెప్పక నను నీదు హృదికి
ఎదలి యాదరి లో అనుచుంటి యార్తనాము ఘోషవోలె

తీపిమాట లింక వినను తీయనైన మురళి వినను
ముగ్ధభువన మోహనమగు సుభ శబలము జూడ నింక
నాదు ప్రేమ దెలియ బలుక పటన సేయ ప్రేయసివలె
మాటలేల పేలు యిక మాటలు సరి నీకు నాకు

అయిన నొక్కమాట స్వామి అర్థయుమింక వినవు సేకు
నోట బలుక బోను గాని నాకులు తెలుప మరిని యెప్పుడు
ఓడక నను నే బలికిన పలుకు నిజములని దలవకు
పలుక లేనినాడు నీతో పలుకె యాగెనని దెలియుము

వేడ్కకొలకు గోదాస్వామి

వేడ్కకొలకు గోదస్వామి వేడి నిన్ను నిలుచుట యిటు
పూవుతేనె పుప్పొడులను గ్రోలిన వింజామరివ్వ

తరులకొమ్మ కొమ్మలందు తరుణమునగు మొత్తలందు
పూచిన పుష్పరేకల మధుపుష్పమయ్యె నా హృదయము
వేడుకతోయి గోదాస్వామి వేడి నన్ను నిలుచుట యిటు
సుందరమగు నాదు హృదయ చందనమును నీకివ్వ

నింగినీలి యంబరమున నిలుచువేల తారలందు
దండమావంటి కోర్కె దాటుకొల నా హృదయము
అటలాడగాదు నిన్ను సరుగు దెంచుమని నిల్చుకుట
పూర్ణహృదయ బింబమునిడి మూర్తి జేయ నీ పదముల

ఉదయసంధ్య మసకలందు కదులు వెలుగురేఖలందు
సుప్రభాత అరుణబాల శుచికిరణము నా హృదయము
రాసక్రీడ సలుపగాదు రతులనన్ను కోర్కెగాదు
రుచియగు నా హృదయరేఖ కుత్రిమందు గలుపుటకయి

నింగిపుడమి కలిసేటి క్షితిజ సంగమమున సుందరివలె
అందమైన వనరేఖా సుందరిముల నా హృదయము
ఆశతేమొ దీర్ఘమౌగ నరసిగాదు నిను నిలుచుట
అందములను నాదు నీదు సుందరమున గలుపుటకయి

ఈ విరహము వేదనముల నిట్టి నిన్ను నే నిలుచుట
మత్తుకొలకు గాదుస్వామి మరులుజెంది గాదుస్వామి
కోర్కెకొలకు గాదు లేక కోర్కెదీర్పమనియు గాదు
కొసను మిగులకుండ నాదు కోర్కెలన్ని ద్రుంపమనుచు

నీదుం తప్పు లెంచవేమిం ?

నీదుతప్పు లెంచవేమి? నీ నడతల మార్చుకొనవు
ప్రభుని తప్పులెంచుటేల? విభునినింద చేయుటేల?

నిశ్చలముగ మనసునిలిపి నిండుప్రేమ నిలిచినావ?
నిర్మలముగ మదినిదలచి నీదుస్వామి దలచినావ?
నోటస్వామి యని పలికెదు నెటకో మనసు నంపుచుందు
ఇదియభక్తి? కాదు కాదు - నిది చపలము వికృతమగును

లోకచింత నొదిలితినని లోలత పలికెదవు నెపుడు
కోర్కెలపయి పెనుగులాట కూర్మి విలువదొక్క క్షణము
క్షణము మౌనమూనవుకద మనసులోని కదలికలను
కోర్కెలెన్నొ కోరికోరి కొంతలెన్నొ యెక్కుదవిల

ఎంతమంది మానవులతొ నెంతచిత్ర స్నేహములను
మాటలెన్నొ పలికెదవిల మధువులెన్నొ నొలుకుచుందు
పరులమనసు నొచ్చునటుల పరుషపదము లెన్నొ పలికి
కంటనీరు గార్చునటుల గాయిచిచ్చు పెట్టెదవిల

చీమచిట్టెలుకలి గలచిన చిదిపివేయు వెందుచేత?
పాముజూచి వెఱపునంది పారిపోదు వెందుచేత?
పక్షిపైకి ప్రాణముండ పరగ మంచె నెక్కితివిల
అన్నియూళ్లు నుండకొనుదు విభునిచేర గోరదగున?

అవునుస్వామి నాదెతప్పు ఆత్మపలుకుమాట నిజము
నిశ్చలముగ నిన్నుదలచి నిమిసమైన గొలువలేదు
కోరికలతొ యాచనలతొ కుందుచుంటిలోకమందు
నిందలాడ తప్పునాదె నిలిచితినిదె శిక్ష నిమ్మ

ఏ భగవంతు చేతిచలువో!

ఏ భగవంతు చేతి చలువో, యే పరముని కృప చూపో,
ఈ జన్మమున నాదు కోర్కె యీ విధముగ సఫలమాయె.

తనువు నందు తేజమొచ్చె కనులయందు కాంతి హెచ్చె
మదిని గలుగు చిక్కులింక మాయి క్రొత్త దనము వచ్చె.
గత దినముల నాటి దుఃఖము గానరాదు ఎటు జరిగెనో,
పూవు వలెను విరిసి నేను పులకరించు టెందుల కిటు?

నాది యనెడి భావములిక నాశమొందె నాదుమదిని
'నాదు లేదు' అనెడు నూత్న నవ్య పథము దొరికె నాకు.
చిరిమిన దివ్య దీపమువలె క్రొత్త కాంతి గోచరించె
ఇట్టి త్యాగ సర్వస్వము ఎట్టి దేవదూత చలువో,

నిత్య రహిత సుఖమునందు నీరసించి బహు విధముల
భక్తి యనెడి పవిత్ర దివ్య పథము నేడు కానిపించె.
స్వచ్ఛ నిర్మల గంగవోలె స్వచ్ఛమైన జలము దొరికె
భక్తి యనెడి మధురలహరి శక్తి మీర నిచ్చిరెవరో?

కోరికలను కోసలు తెగెను క్రోధమెడంగ దూరమేగె
శ్రీ పదములు నా మదిని నిండులాగె సుందరముగ.
ఇంద్ర నీలమణులవలెను చంద్రకాంతి సోనలవలె
పాలమీద మీగడవలె భక్తి పక్వమాయె నేడు.

విమలమైన నాదు మదిని వింత స్పందనలు గలుగును
జగతి పైని జగతి కీర్తి జాగృతులతో రక్తి లేదు.
పరమ పురుష! నీదు భక్తి సగవరించి దప్పితి స్పృహ.
చిత్తమందు కరుణ దలచి శ్రీ పదముల తేర్చుకొనుము.

వరము లడిగి వ్యధనుంజేయం

వరములడిగి వ్యధనుచేయ, వాంఛలడిగి బ్రుంగదీయ,
విలపకుండ నన్ను ధరను నీలయాదిచేసి గలుపు.

అంబరమున తారవోలె నలరుకోర్కె లేదు స్వామి.
చుక్కలందు చంద్రునివలె చొక్క నాకు శక్తి లేదు.
దివ్యకిరణ మండలమున దీప్తనవగ శక్తి లేదు.
నమ్మ ధరణి జన్మనీక నాదు తావు మాపివేయి.

వరము లిత్తువేమొ నీవు వరముల మతి నేమగుదును,
మర్త్యనగుదు మత్సరమున మదముజెంది వ్యవహరింతు.
కన్నుమిన్ను గానకుండ కఠినమనసు నయ్యెదనిక.
మొదటికొత్తు భ్రష్టుడనయి మోముత్రాల జనులునవ్వ.

లోకనాథ, తెలిసికొంటి లోకమందు భక్తజనులు
కోర్కెలంటి సుఖములంటి కూర్మిమోద మందలేదె
నేను సుఖము అందగలన? నీవరముల తీవసంది?
వరములేల విశ్వభర్త, వచనమిమ్ము కరుణబ్రోవ

కనుట వినుట కాదు స్వామి, గలిగినమది యనుభవముల
పొందుచుంటి కావున నిటు కోరుచుంటి యెదురునిలిచి
వరములొద్దు, కోర్కెలొద్దు వరుసలెన్నొ కలుపబోకు
నీవెనాకు వరసవావి నీవెనాకు దిక్కుమొక్క

వారసుడవు నీవు నాకు వ్రాయుచుంటి నాదు వీలు
కర్మబంధనముల నీకు సర్వ మర్పణములనంట
పంచభూతములను గలుపు పరగ నాకు జన్మనీకు
నాదునాత్మ విమల సుమము నవవిధులుగ స్వీకరించు

తెలుపన దిక యేమి లేదు !

తెలుపన దిక యేమిలేదు తేటపఱచి విన్నవింప
వివరముగను నాదు కథను విశదముగను దెలిపితి కద

లోకమందు నెవరులేరు, లోకు లెవరు నాకు గారు
ఆత్మజనుడు నీవె నాకు నంచు దోసి లొగ్గితినిటు
కథను దెలిపి చివరి వఱకు కరుణ గలుగ గావ మంటి
పూవు దళము చేర్చి పేర్చి పూలమాల గట్టినటుల

నీదు నామ స్మరణ దప్ప లేదొక పని వేఱు నాకు
నీదు కరుణ నొందు వఱకు నిరతము నిదె నా పనియని
ఇంక నెటుల విశద పఱతు? నిది పలుకనె దెలుపలేదా?
తనర పూస పూస గ్రుచ్చి దారమునకు జేర్చినటుల.

నీయనంత గుణగణముల నిత్యము నిటు పాడెదనని
వినుమ, జేరునంత వఱకు నిదురబోవ ననుచు నీకు
ఎన్నిమార్లు వినతి జేసి వినయ మొప్ప దెలిపితి గద,
పాపనొడిని జేర్చి తల్లి పలుకు పాట నేర్పినటుల.

పాతపాట పాడ జాల, పాత పలుకు పలుక జాల,
పాత కథల దెలుప జాల పరవశింప నీవు నేమ,
నా మనసున యేమిగలదొ నయము మీర దెలిపి తెపురా,
చెప్ప జెప్ప విసుపుబుట్టె చెవిటివాడ వేమొ స్వామి,

మఱల దెలుపుచుంటి స్వామి, మదిని గలుగు వాంఛ యేమొ
ఇంద్ర పదవి సుఖము లొద్దు చంద్రకాంతి సొత్తు లొద్దు,
మఱల మఱల జన్మ నీకు మఱల మఱల వ్యధల నీకు
అసలు నేను లేక నీలొ నంతరింతజేయు స్వామి.

ఏ స్థలమందు నీవుగలవో!

ఏ స్థలమున నీవు గలవా యాస్థలమున నేనుదేగ
నీదు నామములను గలచి నీపదముల సేవఁజేతు

నీలి మేఘములను నీవు నిలిచియుంట జూచి నేను
వనమయూరినయి నటనను నొనరసేయు చుంటినిగద
నాదురూపు, నృత్యగీతి నాట్యరీతి నచ్చెనుగదు
నాదుభక్తి నీకు దెలియు నచ్చకెటుల యుంటిని ప్రభు

సుమములందు మధువుగనుచు సూక్ష్మముగను నిండజూచి
భ్రమరమునయి తూలి భక్తి భావగీతి పాడుచుంటి
నాదుభక్తి గీతినచ్చి నవపులకలు గలిగెన మది?
పులకరింపు గలిగినదని పూవుదెలుపు చున్నది గద

మధువసంత ఋతువునందు మదనుడవయి యుంటజూచి
కోయిలనయి మధువనమున కుహూకుహూయని కూయుచుంటి
నాకుహూ కుహూ స్వరములందు పరవశములు విరిసెనప్రభు
వినవకేమి; నవచిగురుల విందు నివ్వ కలరంపగ

నేను నీకు సేవకుడను, నీవు నాకు స్వామివయ్య
అగ్నిహోత్రమునకు దర్భ యాజ్యములను బ్రోవుజేతు
మోత బరువులన్ని నేను మోసిసేవ జేసెదనిక
ఉండమన్న చోట నుండి యాటగములు జేయుచుందు

ఓంకారము స్వామి నీవు ఒక్కనాడు వేరయితిని
నీపదరజకణము నేను నీయఖండ లేఖనేను
నిను విడుచుట సంభవించె నేనెఱుగను శాపమేమొ
నినుఁ గలిసిపోవుట యిక నిజము నాదు లక్ష్యము ప్రభు.

విజయ మంగళమును గూర్చు!

విజయ మంగళమును గూర్చు విశ్వ జనుల కందరికిని
ఉన్నత పథమునను నడుచు నూహ గలుగ జేయు స్వామి

నిర్మల స్వచ్ఛ శ్రీ కరమగు నమల పూర్ణ హృదయమిచ్చి
జ్ఞాన పథము నందు నడుచు జాగృతులను గలుగజేయు
లేమి హింస పీడ లింక లేశమైన మిగులకుండ
నీదు బిడ్డలందరను నూతన నిత్య సుఖము గలుగజేయు

ఉత్తమ మగు లక్ష్యములను ఉన్నతాశయముల నంద
విడువని దృఢ దీక్ష గలిగి వెలయునటుల దీవెనిమ్ము
శూన్య హీన భేదభావ నుడుల నుండి దవ్వి జేర్చు
పూర్ణమానవులుగ మమ్ము పొసగజేయు పూర్ణపురుష

మనుజకోటి కంతటికిని మానస శాంతి సుఖము నిచ్చి
జీవన శివ పథమునందు జీవితమును నడుపు నటుల
అనూనసత్య దుష్టశక్తి మంతరింప నీపురమిసి
స్వర్గసీమ జేయు మిలను సర్వజనులు సంతసింప

సత్యము శివ సుందరములు సర్వ సృష్టి నిలుచు నటుల
నిత్య సత్య సుధామయము నిర్మలముగ దెలియు నటుల
అజ్ఞానమయము దొలగి యంధతమస మపహరించి
పావన మగు మార్గములను పథము జేర దారి చూపు

నీదు బిడ్డలము ప్రియులము నిర్మల మగు వేడికోలు
నీయనంత దివ్యశక్తి నిజము దెలియ కరుణ జూపు
భువిని దివిగ జేసి మమ్ము పూర్ణమానవులుగ దిద్దు
విజయ మంగళమును గూర్చు విశ్వజనులు మోదమంద